వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 27, జనవరి, 2023 16 పేజీలు

## ఉర్సు ఉత్సవాలకు హాజరైన మంత్రి



2లో..

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు
- ఉత్తమ అధికారులకు అవార్డులు అందజేత

వివరాలు లోపలి పేజీల్లో





భద్రకాళి బండ్ పై 150అడుగుల జాతీయ జెండా దృశ్యం

వివరాలు లోపలి పేజీల్లో

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో వేడుకలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రాల్లో కలెక్టర్‌లు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్లు మాట్లాడుతూ.. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే ఆయా పార్టీల కార్యాలయాల్లో జిల్లా అధ్యక్షులు జాతీయ జండాను ఆవిష్కరించారు.

## భద్రకాళి బండ్ పై 150 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు



8 లో..

# చిలకలగుట్టపై వెలిగిన దీపం



- గుడి మెలిగే పండుగతో మొదలైన ప్రధాన ఘట్టం
- మేడారం కన్నెపెళ్ళి ఆలయాలు అలంకరణ
- సమ్మక్క సారలమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు

తాడ్వాయి, ప్రభాతవార్త : మినీ జాతరకు వేళయెను. కోట్లాదిమంది భక్తులుకోరిన కోరికలకు వరాలిచ్చే వన దేవత చిన్న పండుగ రానే వచ్చింది. ఫిబ్రవరి 1నుండి 5 వరకు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతరను నిర్వహిస్తారు. ఈ పండుగను ముందు రోజునే ఇటు మేడారంలో గురువారం రోజున గుడిమెలిగే పండుగ నిర్వహించారు. గ్రామంలోని సమ్మక్క ఆలయం కన్నెపెళ్ళిలోని సారలమ్మ ఆలయాన్ని మంచినీళ్లతో శుద్ధి చేసి పసుపు, కుంకుమలతో అలంకరించారు. ఆడబిడ్డలు సమ్మక్క ఆలయంలో పసుపు,కుంకుమలు పెట్టి అలంకరించగా పూజారులు డోలు వాయిద్యాలతో సమ్మక్క పూజారి మునేందర్ ఇంటినుండి దేవత సామాగ్రిని గుడికి తీసుకువచ్చారు.

# చిలకలగుట్టపై వెలిగిన దీపం

(మొదటి పేజీ తరువాయి..)

దూప, ధీప నైవేధ్యాలు సమర్పించి యాటపోతుతో మొక్కులు చెల్లించారు. అదేవిధంగా కన్నెపెల్లిలో కాక సారయ్య ప్రధాన పూజారి ఇంటి నుండి దేవత సామాగ్రిని తీసుకువచ్చి సారలమ్మ గుడికి చేర్చెను. దీప దూన నైవేద్యాలు ఇచ్చి మొక్కులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పూజారులు సిద్దబోయిన సమ్మారావు, నర్సింగారావు, పూజారావు, జనార్ధన్, వెంకటేశ్వర్లు, సురేందర్, దోగె నర్సింగారావు, కన్నెపెల్లి పూజారులు కాక సారయ్య, కాక అమృత, కిరణ్, శ్యాం తదితరులు నిర్వహించారు.

### వచ్చేవారం మండమెలిగే పండుగ

వచ్చే బుధవారం మండమెలిగే పండుగను నిర్వహించనున్నారు. దీంతో రెండవ ఘట్టం పండుగతో మినీ జాతర ప్రారంభమవుతుంది. సమ్మక్క సారలమ్మల గద్దెలను అలంకరించే ముందు గేట్లకు తాళాలు వేసి భక్తులను లోపలికి రానివ్వకుండా మంచినీటితో శుద్ధి చేస్తారు. మహిళా భక్తులు పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. అనంతరం ఇంగ్లీష్ మీడియం పాఠశాల వెనుక గల దేవుడి గుట్ట నుండి కంకవనాన్ని బుధవారం చీకట్లోనే రహస్యంగా గుట్టకు వెళ్ళి అంకవనం తీసుకుని తెల్లవారకముందే గద్దెలకు చేరుకుని ప్రతిష్ట చేస్తారు. అనంతరం పూజారులంతా చిలకలగుట్టకు వెళ్ళి గ్రామస్తులెవ్వరి కంటపడకుండా దీపాన్ని వెలిగించి మొక్కులు సమర్పించి వస్తారు. దీంతో మినీ జాతర పండుగ ప్రారంభమవుతుందని తెలిపారు. ఇప్పటికి మేడారం, కన్నెపెల్లి గ్రామాలలో పండుగ సందడి నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాల నుండేకాకుండా పొరుగు రాష్ట్రాల నుండి ఆదివాసీ గిరిజనులు, భారీ ఎత్తున మండమెలిగే పండుగ, గద్దె పండుగలకు మేడారం చేరుకున్నారు.







## ఉత్తమ ఉద్యోగిగా తహశీల్దార్ ఉమారాణి

**భీమదేవరపల్లి ప్రబాతవార్త జనవరి 26:**



భీమదేవర పల్లి మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఉమారాణికి 74వ గణతంత్ర దినోత్సవం సంధర్బర్భంగా ఉత్తమ ఉధ్యోగిగా హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ గాంధీ హన్మంతు వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి రంగనాథ్ చేతుల మీదుగా ఆవార్డు అందుకున్నారు, ఈ సంధర్బంగా తహాశీల్దార్ మాట్లాడుతూ అంకిత భావంతో నిర్వహహించిన విధులకు ప్రత్యేక గౌరవం గుర్తింపు లబిస్తుందని అన్నారు. ఈ ఆవార్డు రావడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహాకరించిన తోటి ఉధ్యోగులకు సబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెయింటింగ్ షాపును ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి

**రాయపర్తి, జనవరి 26, ప్రభాతవార్త**

రాయపర్తి మండల కేంద్రంలో రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావుకు చెందిన ఆకుల ట్రేడర్స్ (పెయింట్స్, ఐరన్, సిమెంట్) నూతన షాపును గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. అనంతరం మండలంలోని కొండూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవివిగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నరసింహనాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, వివిద గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి

**కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 26:**

రాష్ట్ర గవర్నర్‌పై అసభ్య పదజాలంతో మాట్లాడిన ఎమ్మెల్సీ పాడి కౌశక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. గురవారం స్థానిక ఎస్సై సతీష్‌కు పిర్యాదు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బిఆర్ఎస్ పార్టీకి కోవర్టుగా పని చేశాడని దొడ్డిదారిలో ఎమ్మెల్సీ పదవి పొందాడని అన్నారు. బుధవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర గవర్నర్‌పై అసభ్య పదజాలంతో మాట్లాడాడని మహిళ అనే గౌరవం లేదని రాష్ట్ర ప్రదమ పౌరు రాలికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేదని అన్నారు. తక్షణమే పాడి కౌషిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాడు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మాట్ల రమేశ్, జిల్లా అధికార ప్రతినిది తుమ్మ శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి కొండం శ్రీనివాస్, మండల ఉపాద్యాక్షులు బండి సంపత్, కొలుగురు రాజన కుమార్, పట్టణ అధ్యక్షులు పాసాని రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కొలిపాక తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ఆర్‌కెఎస్ సంఘం ఆద్వర్యంలో గణతంత్ర వేడుకలు



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 26:**

భారతదేశ గణతంత్ర 74వ దినోత్సవం సందర్భంగా బిఎన్ఆర్‌కెఎస్ సంఘం ఆద్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వరంగల్ ఇంచార్జి రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ డా.బిఆర్ అంబేడ్కర్ ముసాయిదా కమిటి అధ్యక్షునిగా నియమించబడి అతడు చేసిన కృషికి 2సంవత్సరాల 11నెలల 18రోజుల కష్టంతో జనవరి 26, 1950రోజున ప్రపంచాల కంటే బలమైన లిఖిత రాజ్యాంగంగా నిర్మించబడి భారత దేశ పరిపాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎన్ఆర్‌కెఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు వక్కల రవి, దేవరుప్పుల బిక్షపతి, మండల ఉపాద్యాక్షులు గొడుగు రమేశ్, గ్రామ ప్రదాన కార్యదర్శి ఎండి పాషా, గ్రామ కొశాధికారి ప్రశాంత్, ప్రచార కార్యదర్శి సారాజి శ్రీను, తదితర కార్మికులు నాల్గొన్నారు.

## విధ్యార్తులు కష్టపడి ఉన్నత శిఖరాలు అదిరోహించాలి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 26:**

మండల కేంద్రంలోని ఆదర్శ విధ్యాలయంలో 74వ గణతంద్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా క్రీడల్లో గెలుపొందిన విధ్యార్థిని విధ్యార్థులకు స్థానిక ఎఎస్ఐ నరసింహా రెడ్డి పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు.

ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులు కష్టపడి చదువు కోవాలని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కన్న తల్లి తండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసకు రావాలని అన్నారు. ఆటలు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహాద పడుతాయని మేధ వక్తిని పెంపోందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కుమార స్వామి, పాఠశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్, శోభారాణి, స్వరూప, ప్రసాద్, అనిత, రమ్య, వినయ్ తదితరులు పాల్గోన్నారు.

## జెన్యూస్ లైఫ్ కేర్ కంపెనీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 26:**

జెన్యూస్ లైఫ్ కేర్ ప్రైవేట్ కంపెనీ వ్యవస్థాపకులు అల్లీపూర్ గ్రామవాసి మెనేజింగ్ డైరెక్టర్ పెండ్లి సుధాకర్ ఆద్వర్యంలో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సధాకర్ మాట్లాడుతూ అంబేడ్కర్ రాజ్యాంగ నిర్మానంలో కల్పించిన హక్కులను రిజర్వేషన్ ద్వారానే చదువు దూరం కాకుండా అన్ని వర్గాలకు సమన్యాయం పొందుతున్నారని అందులో నేను ఒక్కడిని అని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రణయ్, వంశి, నవీణ్, అనిల్ కుమార్, అఖిల్ సాయి, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**కమలాపూర్ ప్రబాతవార్త జనవరి 26:**

మండలంలోని తాహీల్దార్ కార్యాలయంలో 74వ గణతంత్ర వేడకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సిఐ సంజీవ్ జాతీయ జెండా ఎగురవేసి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ఎంపిడివో పల్లవి ఆద్వర్యంలో తన కార్యాలయంలో జాతీమ జెండా ఆవిష్కరించారు. మండలంలోని వివిద గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఆయా యూనియన్ కుల సంఘాల ఆద్వర్యంలో జాతీయ చెండాను ఆవిష్కరించి గణతంత్ర వేడుడలు నిర్వహించారు.

## విద్యుత్ కోతలతో రైతుల ఇక్కట్లు

**ఐనవోలు, జనవరి 26, ప్రభాతవార్త**

కరెంట్ కోతలతో ఇబ్బందులు పడుతున్నామని కక్కిరాలపల్లి గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కకి క్కరాలపల్లి గ్రామంలో రైతులు విలేకర్లతో మాట్లాడారు. గత వారం రోజుల నుండి కరెంట్ సక్రమంగా రాకపోవడంతో పంట చేన్లు ఎండిపోతున్నాయని వాపోయారు. కరెంట్ ఎప్పుడు వచ్చి పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పంట చేన్లు చేతికి అంది వచ్చే సమయంలో ఇలా కరెంట్ కోతలు విధించి రైతన్నల పొట్ట కొట్టవద్దని ఆవేదన చెందారు.

విద్యుత్ అధికారులు స్పందించి గతం మాదిరిగా కరెంట్ ఇచ్చి ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో బర్ల కుటుంబం, శాతరాజు ఎల్లస్వామి, కంజర్లరమేష్, బర్ల సురేష్, పిన్నింటి మాధవరావు, పిన్నింటి రాజు, దేవేందర్‌రావు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు తీసుకున్న నడికూడ తహాశీల్దార్

నడికూడ, ప్రభాతవార్త: గణతంత్ర్య దినోత్సవ ం సందర్భంగా ఉత్తమ ఉద్యోగి అవార్డు నడికూడ మండల తహాశీల్దార్ వీరగంటి మహేందర్ హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, వరంగల్ పోలీసు కమీషనర్ రంగనాధ్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవారు్డ తీసుకోవడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డుతో మరింత భాద్యత పెరిగిందన్నారు.

## 23వ డివిజన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పోచమ్మమైదాన్, జనవరి 26, ప్రభాతవార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్‌లోని కొత్తవాడ తుమ్మల కుంట పలు కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ వివిధ సంఘాలు స్థానికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉద్యమకారుడు 23వ డివిజన్ అధ్యక్షులు బొల్లు సతీష్, ముఖ్య నాయకులు రుద్రవీర భద్రయ్య లక్కర్స్ మొగిలి బేతి రమేష్ అక్బర్ సర్వర్ సాదం వెంకన్న మనుబోతుల పద్మ కుమార్ ఇల్లందుల పద్మ బిక్షపతి గడ్డం సునీల్ యాకూబ్ పాషా అన్వర్ నంబి మురళి రాము రెహానా సాబీర్ కలకోట్ల సరిత కన్నయ్య ప్రవీణ్ జన్ను రవి రాసమల్ల కుమార్ సుమంత్ రాజ్ కొయ్యడ క్రాంతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పోచమ్మమైదాన్, జనవరి 26, ప్రభాతవార్త**

మహానగరం 26వ డివిజన్‌లోని డాక్టర్ నరసింహారావు హస్పటల్ వద్ద దుర్గేశ్వర స్వామి ఆలయ చైర్మన్, ఉద్యమకారుడు ఎలకంటి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను 34వ డివిజన్ కార్పోరేటర్ దిడ్డి కుమారస్వామి చిన్నారులు, విద్యార్థులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టోర్నీ విజేత వెంకటాపురం

**వెంకటాపురం(నూగూరు) ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక కాఫెడ్ మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా గురువారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఫైనల్‌లో వెంకటాపురం, కొంగలా జట్లు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన వెంకటాపురం జట్టు నిర్ణిత 15 ఓవర్లలలో 141 పరుగులు సాధించగా 142 లక్ష్యంతో బరిలోకి దిగిన కొంగలా జట్టు నిర్ణిత ఓవర్లలో 129 పరుగులు చేసి ఓటమి చెందింది. ఈ మ్యాచ్‌లో వెంకటాపురం జట్టులో బ్యాటింగ్‌లో వెంకటేష్ 40 పరుగులు చేయగా అనంతరం బౌలింగ్‌లో 5 వికెట్లు తీసి వంశీ తన జట్టుకు విజయం అందించాడు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిఐ శివప్రసాద్, చిడెం మోహనరావు, సయ్యద్ హుస్సేన్, గంప రాంబాబు, ఎంపీటీసీలు సీతాదేవి, గర్లపాటి రవి, వేముల ప్రభాకర్, గుర్రం పుల్లారావు, పీర్ల కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎంపిలకు ప్రాధాన్యత

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పతకాల లబ్ధిలో ఆర్ఎంపిలకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆర్ఎంపి సంఘం మండల అధ్యక్షుడు పుట్ట హనుమయ్య ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ ఆర్ఎంపీల ఆరోగ్యల సేవా కేంద్రానికి రూ.20లక్షలను మంజూరు చేస్తామన్నారు. నియోజకవర్గ ఆర్ఎంపీల సమస్యలపై మొదటిసారిగా అసెంబ్లీలో ప్రస్తావించింది. నేనే. మీ సమస్యలన్నింటికి సీఎంకి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు వైద్యాన్ని అందించడంలో ఆర్ఎంపీల పాత్ర ప్రముఖమైందదన్నారు. ప్రభుత్వం ద్వారా మీ సేవలకు తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆర్ఎంపీల సంఘం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, అన్ని మండలాల అధ్యక్షులు ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం, ర్త్రాషంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

**- కత్తివెంకటస్వామి**

నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త

రాభోయే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసమే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆ పార్టీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ కత్తివెంకటస్వామి పేర్కొన్నారు. గురువారం నర్సంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలపై ధరల భారాన్ని మోపుతుందని, ప్రధానమంత్రి మోడి విధానాలతో దేశ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మతత్వాన్ని ప్రేరేపిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. బిఆర్ఎస్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ విరుద్ధమైన పాలన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అబాసు పాలు చేస్తుందన్నారు. దేశ బావిభారత ప్రధాని రాహుల్‌గాంధీ చేపట్టిన జూడో యాత్రలో కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి మెలిసి పాల్గొంటున్నారని అదేవిధంగా రాష్ట్రంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రతి ఒక్కరు అధికారమే లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మనస్పర్ధలు పక్కన పెట్టి చేయి చేయి కలిపి పనిచేయాలని



కోరారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే సీటు ఎవరికి కేటాయించినా అందరం సమన్వయంగా కలిసి పనిచేసి గెలువాల్సిన అవసరం ఉందన్నారు.

# ఏజెన్సీలో ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు

**-ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు స్టేషన్, వివిధ పార్టీల ఆఫీసులు**

**-విద్యార్ధులకు బహుమతులను ప్రధానం చేసిన తహసిల్దార్, ఎంపీడీవో**

తాడ్వాయి,ప్రభాతవార్త ::

ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండలంలో జనవరి 26 రిపబ్లిక్ డే ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు స్టేషన్, బస్టాండ్ ప్రాంతంలోని సహకార సంఘం ఆఫీసులో ప్రభుత్వ పాఠశాలల్లో అదేవిధంగా మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ పార్టీ ఆఫీసు, బస్టాండ్ ఏరియాలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి స్వీట్‌లను పంపిణీచేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అరటిపండ్లు పంపిణీ చేశారు. అంతేకాకుండా మండల పరిషత్ కార్యాలయంలో కో.ఆప్షన్‌మెంబర్ దిలావత్ ఖాన్ చేత ఆశ్రమ పాఠశాల విద్యార్ధులకు ఎంపీడీవో ప్రసాద్ బహుమతులు ప్రధానంచేయించారు. రెవెన్యూ కార్యాలయంలో జెండా ఎగురవేసిన తరువాత తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్ విద్యార్ధులకు బహుమతులను ప్రధానం చేసి అందరికి అరటిపండ్లు, స్వీట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు



# ఉత్తమ సేవలకు వరించిన అవార్డు



చెన్నారావుపేట, జనవరి 26, ప్రభాతవార్త

సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులు, సిబ్బందికి ఉత్తమ అవార్డులు లభించాయి. భారత గణతంత్ర్య 74వ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వం ఉత్తమ అవార్డుల క్రింద తహసీల్దార్ బన్సిలాల్‌తో పాటు పోలీస్ కానిస్టేబుల్ జ్ఞానేశ్వర్, ఉపాధిహామి ఈసి కిషోర్‌లు ఎంపికయ్యారు. చేసిన పనితీరును గుర్తించి ఉత్తమ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు వరంగల్‌లో కలెక్టర్ గోపి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. కాగా అవార్డు అందుకున్న వారిని తోటి ఉద్యోగులు సిబ్బంది, అభినందించారు.

# ఉత్తమ కానిస్టేబుల్‌గా సుమన్

ఖానాపురం, జనవరి 26, ప్రభాతవార్త



స్థానిక పోలి స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వ హిస్తున్న సుమన్‌కు గణతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఉత్తమ కానిస్టేబుల్‌గా సుమన్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోపి, డిసిపి వెంకటలక్ష్మి చేతుల మీదుగా గురువారం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సుమన్‌కు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఎంపిడివోగా రెండోసారి ఎంపిడివో సుమణవాణి అవార్డు రావడంతో ప్రజాప్రతినిధులు, శుభాకాంక్షలు తెలిపారు.

# ఐటీడీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా

ఏటూర్‌నాగారం, జనవరి 21, ప్రభాతవార్త:

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూర్‌నాగారం ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య, ఐటీడీఏ పీవో అంకిత్ ఆదేశానుశారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు వైటీసీ (యూత్ ట్రైనింగ్ సెంటర్) జాకారం నందు శనివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 ప్రైవేట్ కంపెనీలు పాల్గొన్నాయి.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ,యువకులు 784 మంది హాజరు కాగా, 399 మందిని వివిధ కంపెనీలకు ఎంపిక చేయడం జరిగిందని, ఎంపికైన అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగవకాశం కల్పింస్తామని, ఎంపికైన అభ్యర్థులకు వేతనాలు రూ. 15 నుంచి రూ. 35 వేల వరకు వారి వారి అర్హతలను బట్టి సంబంధిత కంపెనీల వారు నిర్ణయిస్తారని ఏపీవో వసంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో దేశీరామ్, ఏపీడీ ్రశీనివాస్, డిప్యూటీ డీఈఓ సారయ్య, డిప్యూటీ ఎస్‌వో లాల్, డీపీఎం సతీష్, జేడీఎం కొండలరావు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏపీఎంలు, జేఆర్‌పీలు, ఐటీడీఏ ఉద్యోగులు, లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ సుధాకర్ మరియు వెంకట రంగారావు, వివిధ ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ దేవాలయం నిర్మాణానికి భూమి పూజ

నెక్కొండ, జనవరి 26, ప్రభాతవార్త

మండలంలోని నాగారం గ్రామంలో ముత్యాలమ్మతల్లి దేవాలయం నిర్మాణం కొరకు భూమి పూజాకార్యక్రమంలో జడ్పిఫ్లోర్‌లీడర్ పాల్గొని ప్రనులను ప్రారంభించారు. దేవాలయ నిర్మాణం కొరకు ఐదు గంటలు తన సొంత భూమినిచ్చి సమకరించిన స్థలదాత జోగుయాకలక్ష్మి రమేష్ సందర్భంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జల్లె సుదర్శన్, ఉపసర్పంచ్ అటిక సుభద్ర, బీరయ్య, స్థానిక నాయకులు శ్యామ్‌రెడ్డి, సమ్మెట విజయేందర్, గ్రామ పెద్దలు పోనకంటి యాకయ్య, బుచ్చి రాములు, బీఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, మండల నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ రాజిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, తాటిపల్లి శివకుమార్, కారింగుల సురేష్, కొణిజెటి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో ముమ్మరంగా పనులు ..!

**-ఏడు శాఖలకు చెందిన పనులు సాగుతుండెను**

**-ఐదుగురు ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుంది**

**-జాతర పరిసరాలలో రోడ్లు, జంపన్నవాగులో చెత్తా చెదారం తొలగింపు**

**-డీపీవో పర్యవేక్షణలో ఎంపీవోలు, పంచాయతీకార్యదర్శులు పరిశీలన**

**-జాతర పరిసరాలలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యపనులే ..**

తాడ్వాయి, ప్రభాతవార్త :



వారం రోజుల్లో ప్రారంభం కానున్న మినీమేడారం జాతరకు భక్తుల రద్దీపెరగడంతో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేస్తున్నారు. 10 టీంలుగా విడిపోయి ఒక టీం 8 మంది చొప్పున అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. ఐటిడిఏ పీవో అంకిత్ సూచనల మేరకు డీపీవో వెంకయ్య ఆధ్వర్యంలో 8 ఎంపీవోలు, ముగ్గురు సూపర్‌వైజర్‌లు, 8 మంది పంచాయతీ కార్యదర్శులు ఈ పనులను పర్యవేక్షణ చేస్తున్నారు. కొంతమంది కూలీలను ఏర్పాటు చేసి రెడ్డిగూడెం, జంపన్నవాగు, గద్దెల సమీపం, ఆర్టీసీ వై.జంక్షన్, చిలకలగుట్టఏరియా ఈ ప్రాంతాలలో పారిశుద్ధ పనులు ముమ్మరంగా చేపట్టారు. ఒకటవ టీం అధికారులు 10 మంది కూలీలు పనులు చేస్తుండగా ఇద్దరు సూపర్‌వైజర్‌లు ఉంటారు. చెత్తా చెదారం రోడ్డు మీద లేకుండా ట్రాక్టర్‌ల ద్వారా తీసుకెళ్ళి మేడారం అవతల గల డంపింగ్‌యార్డ్‌లో పోస్తున్నారు. డీపీవో వెంకయ్య ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ ఎంపీవోల ద్వారా నివేదికలు తెప్పించుకుని జిల్లా కలెక్టర్‌కు ఇటు ఐటిడిఏ పీవోకు పనుల విషయాన్ని తెలియజేస్తున్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టడం ఎంతో బాగుందని పొరుగురాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు అభినందిస్తున్నారు. వారం రోజులుగా చేస్తున్న పనులతో జాతర పరిసరాలన్ని శుభ్రంగా ఉన్నాయి. గతంలో కంటే ఈసారి మినీ జాతరకు పనులను చక్కగా చేపట్టడం జరుగుతుందని చూసిన వారంటున్నారు.

**PUBLIC NOTICE**

This is to bring to the notice of General Public that my client **Smt. Thumma Saritha W/o Late Thumma Ravi Kiran Kumar Reddy** R/o H.No.3-36, Zaffargadh, Thammadapalli (I), Ippagudem, Warangal District-506143 has lost Original General Power of Attorney beaing Doct. No.236/IV/2003 dated 16.09.2003 in respect of plot No.179, admeasuring 500 Sq.yards or 418 Sq.Metres in Sy.No.118 situated at Medipally Village and Grampanchayat, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, Telangana, registered with Sub-Registrar, Kattappana Kerala. While she was travelling from Warangal to Hyderabad and she get down bus at Jangaon for Drinking Water and she lost her original GPA Document. Further the General Public is hereby informed that any person or persons have found the said document are requested to hand over the same at the address mentioned below or to my client Smt. Thumma Saritha.

**K.S. SRAVAN KUMAR**
**Advocate**
H.No.MIG-II, C-859, NGO's Colony, Behind Swamy Vivekananda park, Vanasthalipuram, Hyderabad-70.
**Cell: 7416171986**




## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యువ నాయకులు

పరకాల, జనవరి 26, ప్రభాతవార్త

పరకాల నియోజకవర్గ యువకులు ఉద్యమ పార్టీవైపే చూస్తున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు 20 మంది పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో హనుమకొండలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో కొత్త పాత అనే తేడా లేకుండా అందరిని కలుపుకొని ముందుకు వెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువకులను సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామాలల్లో బిజెపి నాయకులు చేసుకున్న తప్పుడు ప్రచారాలను యువకులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మురికి కాలువలు నిర్మించని మీరు అభివృద్ధి ఎక్కడ చేశారు

**వార్డుల్లో సీసీ రోడ్లు లేవు... డ్రైనేజీ వ్యవస్థా అస్తవ్యస్తమే!**

**అమలు కానీ ఎమ్మెల్యే హామీలు**

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి**

పరకాల, జనవరి 26, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని పలు వార్డుల్లో కనీసం మురికి కాలవలు నిర్మించలేని బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి ఎక్కడ చూసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి ప్రశ్నించారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డును గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో కాలినడకన తిరుగుతూ



ప్రజలతో మాట్లాడి కాలనీ వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కనీసం మౌళిక వసతులు కల్పించలేదంటే వారి అభివృద్ధి ఎలా ఉందో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్‌లు పదవులు అనుభవిస్తున్నారే తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జామ మసీదు కాలనీ 9 ఏళ్లయిన కనీసం మౌళిక వసతులు కల్పించడం లేదంటే పాలకుల తీరు ఎలా ఉందో అర్థమవుతుందని అన్నారు. సంక్షేమ పథకాల పేరు చెప్పి ప్రజాధనాన్ని దోచుకున్నారని వాటన్నింటినీ ప్రజలకు తిరిగి ఇచ్చే కార్యచరణ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేపడుతుందని చెప్పారు. రోడ్లు మంచినీటి సౌకర్యం విద్యుత్తు, పేద రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ వంటి కార్యక్రమాలతో పాటు కనీస సౌకర్యాలైన విద్య, వైద్యం కూడా కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ఏర్పాటు అమలు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రిపబ్లిక్‌డే వేడుకలు

రాయపర్తి, జనవరి 26, ప్రభాతవార్త

రాయపర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి జి కిషన్, తమసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, పోలీస్‌స్టేషన్ అవరణంలో ఎస్ఐ బండారి రాజు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గారె నర్సయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార



సంఘంలో పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రరెడ్డిలు త్రివర్ణ పతకాలు ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మచ్చలక్ష్మినారాయణ, మాజీ ఎంపిపి నాగపూరి రాంబాబు, బీసీ సెల్ అద్యక్షుడు చెవ్వు కాశీనాథం, ఎంపిటిసిలు బిల్ల రాధికసుభాష్‌రెడ్డి, ఐత రామచందర్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, వివిధ గ్రామాల ఎంపిటిసిలు మునావత్ వెంకన్న, గాడిపెల్లి వెంకన్న, చినెక్కొండ రజిత వీరస్వామి, ఐనవోలు దేవస్థాన డైరెక్టర్ చిన్నల్నల ఉప్పలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, మండల పార్టీ సహాయ కార్యదర్శి తౌడుశెట్టి రామారావు, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలామంచ శ్రీనివాస్‌రెడ్డి, మంచ్చ సత్యం, పరుపాటి రవీందర్‌రెడ్డి, పోగులకొండ వేణు, చందు మల్లేష్, సంకినేని ఎల్లస్వామి, చందు, రాము, చందు సతీష్, బండి లింగన్న, ఉపేందర్, బల్లెం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడనా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**-ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**-జెండావిష్కరణ చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**-రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో జెండావిష్కరణ చేసిన ఆర్డీవో**

పరకాల, జనవరి 26, ప్రభాతవార్త

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా జరిగాయి.వాడవాడల మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది.ప్రభుత్వ,ప్రయివేటు సంస్థల్లో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జెండావిష్కరణ చేసి గౌరవ వందనం సమర్పించారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జెండావిష్కరణ చేశారు.అలాగే స్థానిక రెవిన్యూ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో రాము జెండావిష్కరణ చేసి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను..అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను వివరించారు.అలాగే స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అమరథామంలో మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణ,ఏసిపి కార్యాలయంలో ఏసిపి జూపల్లి శివరామయ్య జెండావిష్కరణ చేసి గౌరవ వందనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోద అనితరామకృష్ణ, వైస్ చైర్మన్ రెగూరి విజయపాల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి,



ఎంపిపి స్వర్ణలత, కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షుడు శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**శారద పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు :** పట్టణంలోని శారద పాఠశాలల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మార్క సత్యనారాయణ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.

**బాలికల పాఠశాలల్లో :** పట్టణంలోని జడ్పి బాలికల హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్ట్ మెండు రవీందర్ హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాధ్యానతను స్కూల్ పిల్లలకు వివరించారు.స్వాతంత్ర దినోత్సవం అనంతరం భారత దేశ ప్రజలు ఎటువంటి హక్కులు, విధులు, బాధ్యతలు కలిగి ఉన్నామో భారత రాజ్యాంగం వివరించిందన్నారు.భారత రాజ్యాంగం అమలు కాబడిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సేవలు మరువ లేనివని కొనియాడారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యవహరించారు.

**బిజేపి ఆధ్వర్యంలో :** భారతీయ జనతాపార్టీ పరకాల పట్టణ శాఖ అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత ఏటీఎం సెంటర్లో జాతీయ పతాకాన్ని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆవిష్కరించారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పథకాన్ని ఆవిష్కరించి,దేశ రక్షణ కోసం ధర్మం కోసం ఆనాటి మహనీయులు చేసిన సేవలను గుర్తు భాజపా నేతలు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో :** 74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పరకాల పట్టణంలోని బాలికల పాఠశాల ఎదురుగా జాతీయ జెండాను నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ దేశం కోసం దేశ ప్రజల కోసం ఎంతో మంది మహనీయులు స్వాతంత్ర్య పోరాటంలో అమరులు అయ్యారని తెలిపారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులు ఒక వంతు అయితే దేశానికి దిక్సూచి చూపించి దేశ రాజ్యాంగాన్ని రాసినటువంటి మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలే నేటి భారత దేశానికి దిశా నిర్దేశం చేస్తున్నటువంటి అమలైనటువంటి చట్టాలు వల్లనే నేడు దేశం ప్రపంచ దేశంలోనే భారతదేశం రాజ్యాంగ చరిత్రలో నిలిచిపోయిందని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద బడుగు బలహీన వర్గాలను అనేక రకాల హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా కేవలం నరేంద్రమోడీ సూటుబుడ్ రాజకీయాలు, కేసిఆర్ కాంట్రాక్టర్ల కమీషన్లతో కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో ఉన్న ప్రజల కోసం వాళ్లు చేసింది. ఏమి లేదని, నాడు కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి దేశంలో అనేకమంది ప్రజలకు సంక్షేమ పతకాలు అందించి ప్రజల బాగోగులు చూసిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ రేపు రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించడమే రాహుల్‌గాంధీ చేస్తున్నటువంటి భారత్‌జూడో యాత్ర దేశంలోని ప్రజలందరినీ కులాలకు మతాలకు అతీతంగా ఆయన యాత్రకు స్వాగతం పలుకుతున్న ప్రజానీకం ఆదరణ చూడలేకనే కేంద్ర ప్రభుత్వంలో నరేంద్రమోడికి వణుకు పుడుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు అశోక్‌రెడ్డి, కొండేటి కొమరెడ్డి, తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటుకూరి దేవేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పంజగిరి జయమ్మ, సేవాదళ్, అధ్యక్షులు బొచ్చు చందర్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి ఆలీ, మాజీ ఎంపిపి రాంమూర్తి, నలబోలు కృష్ణయ్య, రఘు, నారాయణ, రాజిరెడ్డి, రంజాన్‌అలీ, ఎకు రవికుమార్, తావు పరమేశ్వర్, శ్రావణ్, పబ్బ శ్రీనివాస్, సుమన్, వేణు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామశాఖ రెవెన్యూశాఖ కలయికతో అక్రమ నిర్మాణాల..?

**- మైలారంలో అక్రమ కట్టడాలు**

**- అక్రమ కట్టడాలకు హద్దు అదుపు లేదు**

**శాయంపేట, జనవరి 26 ప్రభాతవార్త :**
మండలంలోని మైలారం గ్రామపంచాయతీలో అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేసే వారు లేకుండాపోయారు. పట్టించుకోవాల్సిన పంచాయతీ అధికారులు నిద్రపోవడంతో అక్రమ కట్టడాలు పోటీలు పడి మరి కట్టేశారు. నిత్యం అధికారులు చూస్తు వెళ్లుతున్నారు తప్ప వీటికి అనుమతులు ఉన్నాయా అని అడిగే నాథుడే లేరు. ఆ భూములు ప్రభుత్వానివి అని కొందరు అంటుంటే సొంతవని మరికొందరు చెబుతున్నారు. ఏదేమైనా నిర్మాణాలు చేసేటప్పు పడు గ్రామపంచాయతీ అనుమతులు తీసుకుని నిర్మానాలు చేపట్టాల్సి ఉంది. అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేకపోయింది. కేవలం నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారు. నోటీసులు ఇచ్చిన తరువాత యజమానులు లెక్కచేయని పరిస్థితి కూడా ఇక్కడ ఉంది. ఇపనపటికీ కార్యదర్శులు నోటీసులు ఇచ్చి ఉన్నా నిర్మాణాలకు నిలుపుదల చేయాలని నోటీసులు ఇచ్చినా కనీసం కార్యాలయానికి కూడా రాని యజమానులు కూడా ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు మాత్రం నోటీసులు ఇచ్చి అది ఇచ్చాం కదా అని చేతులు దులుపుకుంటున్నారు. నరగామపంచాయతీ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ అక్రమ కట్టడాలపై నోరు మెదపకపోవడం విశేషం. అదే గ్రామం ప్రజాప్రనతినిదులు, అధికారులు అక్రమ కట్టడాల గురించి నోరు మెదపకపోవడంపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. అక్రమ కట్టడాలపై ఉన్నతాధికారులు సైతం నిత్యం చూస్తూ



పోతున్నారని, పంచాయతీ అధికారులు మాత్రం నోటీసులు ఇచ్చామని చెబుతున్నారని, ఇప్పటికైనా అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటే గ్రామపంచాయతీలకు ఆదాయ మార్గాలు వస్తాయని ప్రజలు చెపుతున్నారు. పంచాయతీ అధికారులు అలాంటి ఆదాయ మార్గాలను వదిలేసి అక్రమార్కులకు అండగా నిలవడమే ప్రజల్లో చర్చగా మారింది.

# డీఎస్పీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రథయాత్ర

**- ఎస్సీ, ఎస్టీ బీసీలు అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి**

**- వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
అంబేద్కర్ సెంటర్ నుండి దళిత్ శక్తి ప్రోగ్రామ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గోల్కొండ రాజేష్ మహారాజ్ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ రథయాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్, డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పురేళ్ల



రమేష్, మహారాజ్ చేతుల మీదుగాఔ జెండా ఊపి భారత రాజ్యాంగ ప్రచార రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశంలోనే చాటా గొప్ప రోజు అని, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన శుభదినంగా, దళితులు, పీడితుల జన్మదినంగా భావంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 బైకులు ర్యాలీలో పాల్గానారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పి రాష్ట్ర కమిటి సభ్యులు సాయిబాబు, రాజు, జిల్లా నాయకులు, యుగేందర్, మహారాజ్, రాకేష్, మహారాజ్, మరియు వివిధ మండలాల డీఎస్పి అధ్యక్షులు రవీందర్, మహారాజ్, అమరేందర్ మహారాజ్, నరేష్, మహారాజ్, రాజు మహారాజ్, వేణుమహారాజ్, మీడియా ఇంచార్జి దినేష్ మహారాజ్, వివిధ మండలాల డీఎస్పి నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల కళా ప్రాంగణం ప్రారంభం



**పాలకుర్తి, జనవరి26 ప్రభాతవార్త :**
మండలంలోని ఈరవెన్ను ఉన్నత పాఠశాలలో 2000-01 2002-03 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు లక్ష రూపాయలతో పాఠశాలలో నిర్మించిన కళాప్రాంగణం గ్రామసర్పంచ్ ముస్కు నిర్మల చంద్రబాబు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠవాలలను బలోపేతం చేసేందుకు నిధులు కేటాయిస్తుందని ఆమె చెప్పారు. రాష్ట్ర పంచాయతీశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మనబడి మన ఊరు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించారని ఆమె చెప్పారు. పూర్వ విద్యార్థులు పాఠవాల అభివృద్ధికి లక్ష రూపాయలతో కళాప్రాంగణం నిర్మించడం హర్షణీయమని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాదగిరి, ఉపసర్పంచ్ ఐలయ్య, పాఠశాల హెచ్ఎం అమరేందర్, ఉపాధ్యాయ బృందం నర్సయ్య, వెంకటేశ్వర్లు, మధుకర్‌రెడ్డి, సరిత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను ద్వంసం చేసుకున్న కేంద్ర ప్రభుత్వం

**- సిపిఐ ర్త్రాష కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా హన్మకొండ సిపిఐ జిల్లా పార్టీ కార్యాయలంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 74వ గణతంత్ర సంవత్సరంలోనైనా రాజ్యాంగ సంస్థల, ముఖ్యంగా గవర్నర్ వ్యవస్థలో విశ్రంకలమైన పోకడలు మరక పోకుంటే దేశ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. రాజ్యాంగ సంస్థల పరిరక్షణకు విభేదాలను, విద్వేషాలను, అసూయను అధిగమించి, కులం, మతం, ప్రాంతం బాషతో ప్రమేయం లేకుండా అందరు కలిసి కట్టుగా పోరాడుదామని విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగానికి పదవుల్లో ఉన్న వారేవ్వరు సంతకం పెట్టలేదు. భారత ప్రజమైన మేము అని మనంత మనం అమల్లోకి తెచ్చుకున్నామని, మనం తెచ్చుకున్న రాజ్యాంగాన్ని కపాడుకొని అనుక్షణం ఆచరణలో చూపటం మనముందున్న తక్షణ కర్తవ్యం అని అన్నారు. దేశం ప్రస్తుతం ఐదు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. రాజ్యాంగ సంస్థలు సంస్కరణలకు దూరంగా జరుగుతుండడం, అవినీతి విశృంఖలంగా పెరిగిపోతుండడం, చట్టబద్ద పాలనకు చరమ గీతం పాడడం, యువతకు ఉపాధి అవకాశాలు దురమవుతుండడం, వ్యవసాయ సంపద సృష్టించే రంగంగా గుర్తింపును కోల్పోతుండడం అనే ఈ ఐదు సవాళ్లు దేశ ప్రగతికి తీవ్ర ఇబ్బందులకు గురవతున్నదని ప్రభుత్వాలు ప్రజా ధనాన్ని దోచుకోవటానికి సాధనాలుగా మారాయని, చట్టబద్దపాలన ఎండమావిగా మారుతుందని అన్నారు. లౌకిక ప్రజాస్వామ్య భారతదేశాన్ని



కాపాడుకోవడానికి అన్ని వర్గాల ప్రజలు కులమత ప్రాంతాలకు కచ్చితంగా ముఖ్యంగా యువత నడుం బిగించి పోరాడవసిఇన సందర్భంగా ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీనివాస్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, పార్టీ ప్రజా సంఘాల నాయకులు మోతె లింగారెడ్డి, బత్తిని అనిల్‌కుమార్, మాలోతు శంకర్, రాసమల్ల దీనా, స్వరూప, రాజమణి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్‌లు పాల్గొన్నారు.




# కలెక్టర్‌చే అవార్డు అందుకుంటున్న కేయూ అధ్యాపకుడు డా.ఆసిఫ్‌ఇక్బాల్

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 26 ప్రభాతవార్త :**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా హన్మకొండ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వరంగల్ సీపీ రంగనాథ్ నుంచి ఎన్ఎస్ఎస్ పీవో అవార్డును డాక్టర్ ఆసిఫ్ ఇక్బాల్ అందుకున్నారు. ఆసిఫ్ ఇక్బాల్ ప్రస్తుతం కేయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్నారు. డాక్టర్ ఆసిఫ్ ఇక్బాల్‌కు కేయూ వీసీ రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియచేశారు.

# ఆర్ట్సుకళాశాలలో గణతంత్ర వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 26 ప్రభాతవార్త :**



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 74వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్సీసీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్ర మంలోఆయన మాట్లాడుతూ భారతదేశ సర్వసత్తాక ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగాన్నిఅందించిన మహానుభావుడు డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అని ఆయన అన్నారు. ఈసందర్భంగా కళాశాలలో జరిగిన వివిధ అభవృద్ధి కార్యక్రమాలను పేర్కొంటూ ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, ఎన్‌సీసీ అధికారులు డాక్టర్ స్వామి, డాక్టర్ ప్రసాద్, సహాయక రిజిస్టర్ కిష్టయ్య, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# కేయూలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 26 ప్రభాతవార్త :**



న్యాక్‌కు సిద్ధం అవుదాం అనికేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. న్యాక్ గ్రేడింగ్ కొరకు ఉద్యోగులు, విద్యార్థులు కృషిచేయాలని, ఉద్యోగుల సమస్యలు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. కోవిడ్ తరువాత అకాడమిక్ ఇయర్ నియంత్రణలో వచ్చిందన్నారు. పరిశోధకుల కొరకు పీహెచ్‌డీ ప్రవేశాలు పూర్తిచేసే దిశగా ముందుకు వెళ్లుతున్నట్లు తెలిపారు. బాలికల సంఖ్యపెరిగిన నేపథ్యంలో వివిధ ప్రభుత్వ సంస్థలకు వసతి గృహాల నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపినట్లు, మంచి పురోగతి ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం వద్దు న్న పెండింగ్ పనులు పూర్తవుతాయనే దీమా వ్యక్తంచేశారు. ఎన్‌సీసీ కాడేట్‌ల గౌరవ వందనం స్వీకరించారు. ఉద్యోగులకు గణతంత్ర దినత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందచేశారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుతోపాటు పాలకమండలి సభ్యులు ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య టి.మనోహర్, డాక్టర్ సుమతి ఉమా మహేశ్వరి, డాక్టర్ జి.నాగేంద్రబాబు, డాక్టర్ గుండాల మదన్, డాక్టర్ బి.చంద్రమౌళి, డాక్టర్ సీతారాంతోపాటు బోధనా బోధనేతర సిబ్బంది, పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్శిటీ డిగ్రీ, పీజీ ఫీజుచెల్లింపునకు చాన్స్

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 26 ప్రభాతవార్త :**
అంబేద్కర్ వర్శిటీలో డిగ్రీ రెండో, మూడో సంవత్సరం, పీజీ సెకండీయర్ ఫీజు చెల్లింపులకు వర్శిటీ అధికారులు అవకాశం కల్పించారు. ఫిబ్రవరి 6వ తేదీవరకు రూ.500 ఆలస్య రుసుముతో చెల్లించవచ్చునని పేర్కొన్నారు. రెండు తెలుగురాష్ట్రాల్లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. ఇతర వివరాలకోసం విశ్వవిద్యాలయ వెబ్‌పోర్టల్ చూడాలన్నారు. లేదా 7382929621 / 9908089168 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

# ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు



**నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త**
రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం డివిజన్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, బానాల ఇందిరా, రైతు సమన్వయ సమితి సభ్యులు రాయిడి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లా మనోహర్‌రెడ్డి, నాయకులు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోనె యువరాజు, తిరుపతిరెడ్డి, మండల శ్రీనివాస్, గుంటి కిషన్, కొంకీస జ్ఞానసాగర్, సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎఐసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జెండా ఆవిష్కరణ చేయగా ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కౌన్సిలర్లు, ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద సాంబయ్య, యూత్ నాయకులు తుమ్మలపల్లి సందీప్, కోల చరణ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రెవిన్యూ డివిజనల్ కార్యాలయం మండల పరిషత్, తహసీల్దార్, పోలీస్టేషన్‌లలో సంబంధిత అధికారులు మున్సిపల్ కార్యాలయాలో సంబంధిత అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. బిజెపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, బిజెపి నియోజకవర్గ నాయకులు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. మండలంలోని మహేశ్వరం గ్రామంలో మైనార్టీ గురుకుల పాఠశాలలో టిజెఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జావిద్, రామాలయం పాఠశాల అంగన్‌వాడి సెంటర్లును నల్లా భారతి, నాగుర్లపల్లి గ్రామంలో తడుగుల దేవేందర్‌లతో పాటు ఆయా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో సంబందిత నాయకులు జెండా ఆవిష్కరించారు.

### నల్లబెల్లిలో.....

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం ఘనంగా జరిగాయి. ప్రతి గ్రామంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దూలం మంజుల, ఎంపిడిఓ కార్యాలంలో ఎంపిడివో విజయ్‌కుమార్, పోలీస్టేషన్‌లో ఎస్ఐ నార్లాపురం రాజారాం, ప్రెస్‌క్లబ్‌లో కార్యదర్శి మిట్టగడుపుల సాంబయ్య త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎంపిపి, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు బస్టాండు కూడలిలో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలు స్వాతంత్ర్య ఉద్యమానికి సంబందించిన ఘనతను చాటుతూ చేసిన విన్యాసాలు పలువురిని అలరించాయి. విద్యార్థుల వేశదారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. వివిధ గ్రామాలలో సర్పంచ్‌లు మండల కేంద్రంలోని వివిధ పార్టీల నాయకులు వివిధ సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో సంబందిత వ్యక్తులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

### ఖానాపురంలో...

ఖానాపురంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో సీఈవో అంజనేయులు ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో సుమనవాణి, తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో సుహాసిని, వెటర్నరి ఆసుపత్రిలో డాక్టర్ శ్రీలత, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.

### చెన్నారావుపేటలో....

74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని రెవిన్యూ కార్యాయలంలో తహసీల్దార్ బన్సిలాల్, పోలీస్టేషన్‌లో ఎస్ఐ మహేందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో భారతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సరోజన, ఐకేపిలో పిఎం ఈశ్వరయ్య, రైతువేదికలో ఎఇవో స్మిత, అమీనాబాద్ సొసైటిల్లో చైర్మన్లు సత్యనారాయణరెడ్డి, మురహరిరవి, కస్తూర్బా గురుకులంలో ప్రిన్సిపాల్ జ్యోతి, అమీనాబాద్ మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కన్వీనర్ కందికృష్ణారెడ్డి, అధ్యక్షులు బూక్య గోపాల్‌నాయక్, చెన్నారావుపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ కుండె మల్లయ్యలు జాతీయ జెండాలను ఎగురవేశారు. వీరితో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు వివిధ స్థానిక సంఘాలు, ఆటో యూనియన్ యువజన సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు.

### నెక్కొండలో...

74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్కొండ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ కార్యాయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డీఎస్‌వెంకన్న, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి రమేష్, పోలిస్టేషన్‌లో సిఐ హథీరాం జాతీయ జెండాను ఎగరవేశారు. జెండా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సొంటిరెడ్డి యమునా రంజిత్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మారం రాము, కొమ్ము రమేష్‌యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో....

మండలంలోని వివిధ గ్రామాల్లో 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో సంపత్‌కుమార్ జెండాను ఎగురవేశారు. పోలీస్టేషన్‌లో రూరల్ సిఐ సూర్యప్రసాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో కృష్ణ ప్రసాద్ వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి చిలువేరు దయాకర్, ఎస్‌బిఐ బ్యాంకులో మేనేజర్ పవన్‌కుమార్, ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో ఏపిఎం రాజ్‌కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కిరణ్‌రాజ్, దుగ్గొండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సొసైటి చైర్మన్ బట్టుపైడయ్య, నాచినపల్లి సొసైటిలో చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, మందపల్లి సొసైటిలో చైర్మన్ గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహ్మదాపురం సొసైటిలో చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, దుగ్గొండి హైస్కూల్‌లో ప్రాథానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కూస రమేష్, గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు గ్రామ పంచాయతీ కార్యలయంలో పంచాయతీ కార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సర్పంచ్ తోకల మంజుల నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, డీటి తబుజుల్ హుస్సేన్, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, ఆర్ఐ ఆనంద్‌కుమార్, ఎంపిటిసిలు పిండికుమారస్వామి, సుమన్, కొంగర అరుణ రవి చింత లావణ్య యుగేందర్, సిఇఓ ఆరెల్లి బిక్షపతి, రాజయ్య, విజయ శేకర్, బాబు, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దొంతి



**నల్లబెల్లి, జనవరి 26, ప్రభాతవార్త**
మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మామిండ్ల కొమురయ్య ఇటీవల ప్రమాధవశాత్తు చేయి విరిగిపోవడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించడంతో పాటు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, నర్సంపేట పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, స్థానిక వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, జెట్టి రాంమూర్తి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, వికలాంగుల కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షులు వీరన్ననాయక్, కుసుంబ రఘుపతి, కుమారస్వామి, రవీందర్, పోశాలు, తిరుపతి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పలు చోట్ల ఎగరని జాతీయ జెండాలు



**చెన్నారావుపేట, జనవరి 26, ప్రభాతవార్త**
స్వాతంత్ర్య, గణతంత్ర్య దినోత్సవాల్లో అన్ని చోట్ల ఎగురాల్సిన జాతీయ జెండా మండలంలో మాత్రం పలుచోట్ల ఎగురకుండా పోయింది. దేశవ్యాప్తంగా భారత 74వ గణతంత్ర్య వేడుకలు ఎంతో వైభవంగా కొనసాగాయి. కుల, మత, వర్గ బేదం లేకుండా ప్రభుత్వ, ప్రభుత్వేతరతో పాటు స్థానిక సంస్థలు, కార్యాలయాలు, యువజన సంఘాల్లో జాతీయ జెండా రెపరెపలాడుతుంది. దీనిలో భాగంగానే చెన్నారావుపేటలో ఉన్నటువంటి స్టేట్ బ్యాంక్ ఇండియా కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకం ఎగురవేయలేదు. బ్యాంకు మేనేజర్ కానీ, ఇతర సిబ్బంది జెండా ఆవిష్కరణ చేయాల్సి ఉండగా అందుకు బిన్న పరిస్థితులు నెలకొన్నాయి. చెంతనే ఉన్న సహకార సంఘం వద్ద జాతీయ జెండా రెపరెపలాడుతుండగా బ్యాంకు వద్ద మాత్రం జెండా లేకుండా బోసిపోయింది. దీనిపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ జాతీయ జెండాను విస్మరించడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ ఎగురవేసేందుకు ఆ పార్టీ నుండి ఏ ఒక్కరు కూడా ముందుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

## ఉత్తమ పశువైద్యాధికారిగా రామ్మోహన్



**దుగ్గొండి, జనవరి 26, ప్రభాతవార్త**
మండల కేంద్రం పశువైద్య శాలలో పశువైద్యాధికారిగా నోముల రామ్మోహన్ విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ కలెక్టరేట్‌లో 26వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా వరంగల్ కలెక్టర్ డాక్టర్ గోపి చేతుల మీదుగా పశువైద్యాధికారి రామ్మోహన్ ఉత్తమ అవార్డు ప్రశంస పత్రం అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి పశువులకు వైద్య సేవలు అందించినందుకు గాను ఈ అవార్డు అందుకున్నారన్నారు. ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం వచ్చే వరకూ పోరాడుదాం

**- ఏఐఎఫ్‌టియు(న్యూ) ర్త్రాష అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం**

**నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త**
అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం వచ్చే వరకు పోరాటాలని ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేషం అన్నారు. నర్సంపేట పట్టణంలోని అరవింద జగదానంద రైస్‌మిల్ ఇండస్ట్రీలలో, నర్సంపేట పట్టణంలోని ఐరన్ షాప్స్ కిరాణం సాప్స్ ఫర్టిలైజర్ దుకాణాలలో పనిచేయుచున్న మంద మల్లయ్య కూటుకు సంబంధించిన 42 మంది హమాలీ కార్మికులు ఈ రోజు ఏఐఎఫ్టఇయు సంఘంలో చేరిన సందర్భంగా జరిగిన సమావేశానికి మంద మల్లయ్య అధ్యక్షత వహిచంగా ఈ సమావేశంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏఐఎఫ్టఇయు న్యూరాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశం దేశంలో రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కోట్లాది మంది కార్మికులు పని చేయడం జరుచున్నదని అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కానీ, పనిచేసే ప్రదేశాలల్లో కనీస సౌకర్యాలు కానీ, యాజమాన్యాల కార్మికులకు ఎలాంటి సౌర్యాలు లేకుండా శ్రమదోపిడికి గురవుతున్నారన్నారు. కేంద్ర ప్రబుత్వం కార్మిక వ్యతిరేక చటాటలను ఉపసంహరించుకునే వారకు కార్మిక వర్గం ఐక్యంగా నిలబడి పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మేరుగు జనార్ధన్, బొల్లైన రమేష్, ఈరెల్లి రామచంద ంలు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఏటూర్‌నాగారం, జనవరి 26, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రైవేటు కార్యాలయాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో మరియు కొమరం భీం స్టేడియంలో పీఓ అంకిత్ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ భగవద్గీత, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆ ంఘం అధ్యక్షులు బచ్చు సతీష్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ అధ్యక్షులు గండేపల్లి సత్యం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధ్యక్షులు చిటమట రఘు లు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కొమరం భీం స్టేడియంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పీవో అంకిత్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రత్యేక సంస్కృతి,సాంప్రదాయాలతో జీవిస్తున్న గిరిజన తెగలకు విద్య, వైద్య రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తూ ఆరోగ్య సంరక్షణ చర్యలు మరియు వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు ఏటూర్‌నాగారం ఐటీడీఏ కృషి చేస్తుందని అన్నారు. ఫిబ్రవరి 1 నుంచి జరిగే మినీ మేడారం జాతర నిర్వహణకు రూ. 302.010 లక్షలతో 39 రకాల పనులు చేపట్టేందుకు ములుగు జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేయడం జరిగిందని, అట్టి పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 2022 -23 విద్యా సంవత్సరానికి గాను గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మార్చిలో నిర్వహించే పదవతరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు స్పెషల్ యుటిలిటీ కిట్లు, చలికాలంలో రక్షణ కోసం స్వెటర్లు మంకీ క్యాప్‌లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఎపడమిక్ స్కీం ద్వారా 8 టీమ్‌లతో 8 మండలాల్లో వైద్య సేవలు అందిండం జరిగిందని తెలిపారు. మెడికల్ క్యాంపులు నిర్వహించి 32 వేలు 999 మందికి స్క్రీనింగ్ చేసి వైద్య సేవలు అం దించడం జరిగిందని తెలిపారు. గిరిజనులకు ఉచత అంబులెన్స్ సౌకర్యం, కోవిడ్ వ్యాక్సిన్స్ మొదటి, రెండవ, బూస్టర్ డోస్‌లు ఇవ్వడం జరిగిందని,తెలిపారు. ఇంజనీరింగ్ విభాగం ద్వారా గిరిజన భవనాలు, బీటీ రోడ్లు, స్కూల్స్, వసతి గృహాల మరమ్మతులు, గురుకులాలు, మోడల్ స్కూల్స్ నందు గ్రౌండ్ లెవల్ పనులన్నీ ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ. 309. 56 కోట్లు ఇంజనీరింగ్ విభాగం ద్వారా పనులకు వెచ్చిచడం జరిగిందని తెలిపారు. ట్రైకార్ ద్వారా 2021, - 22 సంవత్సరానికి 6,761 యూనిట్లు గిరిజన సంక్షేమశాఖ ద్వారా మంజూరయ్యాయని తెలిపారు. ఆదివాసీ గిరిజన అభివృద్ధిని ఆకాంక్షిస్తూ అంకిత భావంతో అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు , సిబ్బందికి, వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులకు, ఉపాధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గిరిజన ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేసి పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం పీఓ అంకిత్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఏవో దామోర్ స్వామి, ఎస్ఓ రాజ్ కుమార్, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, డీడీ పోచం, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, ఏఈఓ సంతోష్, మేనేజర్ శ్రీనివాస్,, డిప్యూటీ ఈఓ సారయ్య, ఏసీఎంఓ రవీంధర్, తిరుపతి, లాల్, ఐటీడీఏ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మిని జాతరకు వేళయెను ..!



**-మేడారం, కన్నెపెల్లిలో గుడిమెలిగే పండుగ -సమ్మక్కసారలమ్మ ఆలయాలు శుద్ధి,ప్రత్యేకపూజలు -ఆడబిడ్డలు పసుపు, కుంకుమలతో అలంకరణ -సమ్మక్క పూజారి ఇంటి నుండి డోలు వాయిద్యాలతో ఆలయానికి .. -దేవతల ఆలయానిపై అటవీ గడ్డితో అలంకరించే -పూజారులు సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు -గుడిశుద్ధితో మొదలైన మొదటి ఘట్టం పండుగ -వచ్చే బుధవారం మండమెలిగే పండుగ**

**తాడ్వాయి, ప్రభాతవార్త :** మినీ జాతరకు వేళయెను. కోట్లాదిమంది భక్తులుకోరిన కోరికలకు వరాలిచ్చే వన దేవత చిన్న పండుగ రానే వచ్చింది. ఫిబ్రవరి 1నుండి 5 వరకు నాలుగు రోజుల పాటు అంగరంగవైభవంగా జాతరను నిర్వహిస్తారు. ఈ పండుగను ముందు రోజునే ఇటు మేడారంలో గురువారం రోజున గుడిమెలిగే పండుగ నిర్వహించారు. గ్రామంలోని సమ్మక్క ఆలయం కన్నెపెల్లిలోని సారలమ్మ ఆలయాన్ని మంచి నీళ్ళతో శుద్ధి చేసి పసుపు, కుంకుమలతో అలంకరించారు. ఆడబిడ్డలు సమ్మక్క ఆలయం లో పసుపు,కుంకుమలు పెట్టి అలంకరించగా పూజారులు డోలు వాయిద్యాలతో సమ్మక్క పూజారి మునేందర్ ఇంటినుండి దేవత సామాగ్రిని గుడికి తీసుకువచ్చారు. దూప, ధీప నైవేధ్యాలు సమర్పించి యాటపోతుతో మొక్కులు చెల్లించారు. అదేవిధంగా కన్నెపెల్లిలో కాక సారయ్య ప్రధాన పూజారి ఇంటి నుండి దేవత సామాగ్రిని తీసుకువచ్చి సారలమ్మ గుడికి చేర్చెను. దీప దూన నైవేద్యాలు ఇచ్చి మొక్కులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పూజారులు సిద్దబోయిన సమ్మారావు, నర్సింగా రావు, పూజారావు, జనార్ధన్, వెంకటేశ్వర్లు, సురేందర్, దోగె నర్సింగారావు, కన్నెపెల్లి పూజారులు కాక సారయ్య, కాక అమృత, కిరణ్, శ్యాం తదితరులు నిర్వహించారు.

# రిటైర్డు టీచర్‌ను సన్మానించిన కలాం ఫౌండేషన్

**ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన గోస్కుల**

**కలాం ఫౌండేషన్ అధ్యక్షులు సర్మర్ అహ్మద్**

**వెంకటాపూర్, జనవరి 26, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో రిటైర్డు టీచర్ గోస్కుల సారయ్యను కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, టిటియు జిల్లా జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో సుధీర్ఘ కాలంగా పనిచేసి ఎందరో విద్యార్థులను ఉత్తములగా తీర్చిదిద్దారని ఆయన తెలిపారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన సారయ్య సార్ ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదువుకున్నాడని అన్నారు. విద్యార్థి దశ నుండే యువజన సంఘం అధ్యక్షునిగా, గ్రంథాలయం వ్యవస్థాపకులలో ఒకనిగా గ్రామాభివృద్ధిలో కీలకంగా వ్యవహరించారని తెలిఆరు. కబడ్డీ క్రీడాకారునిగా జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో కబడ్డీ ఆటలో పాల్గొని గ్రామానికి గుర్తింపు తెచ్చారని అన్నారు. ఉపాధ్యాయునిగా విద్యార్థులకు చదువు నేర్పించడమే గాక, గ్రామంలోని యువజనులకు కబడ్డీ క్రీడలో మెళకువలను నేరి ్పంచి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దారని సర ్వర్ అహ్మద్ తెలిపారు. ఈ కార ్యక్ర ్మంలో మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ తండ రమేష్, జడ్పీ హెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బండి సురేష్, సర్పంచ్ గట్టు కుమార స్వామి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రాందేవ్, జాగృతి జిల్లా అధికార ప్రతినిధి అంతటి రాము, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తండ నగేష్, మాజీ సర్పంచ్ దుర్గం సమ్మయ్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ములుగు వార్త

### తల్లిదండ్రుల జ్ఞాపకార్థం క్రీడాకారులకు బహుమతులు

**ములుగు, జనవరి 26, ప్రభాతవార్త :** తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కుమారులు పోరిక కరణ్ సింగ్, పోరిక సారయ్య, పోరిక కిరణ్‌లు క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ములుగు మండలంలోని పత్తిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అంగోతు రాజు నాయక్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, లంగిడి, చెస్, క్యారమ్స్, మోహందీ, పాటలు, నృత్యాలు, వ్యాసరచన, వకృత్వ పోటీలు జూనియర్స్, సీనియర్స్ బాల బాలికలకు వేరువేరుగా నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు పత్తిపల్లి ఎంపీటీసీ నూనావత్ మహేష్ నాయక్, గ్రామ సర్పంచ్ గద్దల రేణుక, బహుమతుల దాత పోరిక సారయ్య, అడ్వకేట్ జవహర్ లాల్ చేతుల మీదుగా బహుమతులను అందించారు. గణతంత్ర దినోత ్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా, మానసికంగా ఎంతో ఉపయోగపడతాయని, స్నేహభావాన్ని, పోటీ తత్వాన్ని పెంపొందిస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో కూడా ప్రతిభ కనబరిచి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మాదారపు వెంగళరావు, ములుగు మాజీ ఎంపీపీ భూక్య మంజుల మురళి, ఉపాధా ్యయులు సురేష్, సుచరిత, ప్రసూన, రజిత, నరసింహ చారి, హసీనా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



### బరిగలపల్లి పాఠశాలలో గణతంత్ర వేడుకలు



**ములుగు, జనవరి 26, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని బరిగలపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని హెచ్.ఎం పోషన్న త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థినీ విద్యార్థులు 16 రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి గ్రామస్తులను అలరించారు. ప్రభాతభేరిలో విద్యార్థులు వివిధ దేశనాయకుల వేషాధారణలతో, కోలాట నృత్యాలతో, దేశ భక్తి గీతాలతో ర్యాలీ ప్రదర్శనలు జరిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఇంత చక్కగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను సర్పంచ్, ఎస్ఎంసి చైర్మన్‌లు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గరిగ లత నర్సింగ రావు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కాయిత రమేష్, లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ సభ్యులు కొండి సాంబశివ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల స్థాయిలో 16 రకాల ప్రదర్శనలు చేయడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఏ ప్రభుత్వ, ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల్లో కూడా లేని విధంగా చాలా అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు వివిధ రకాల కళా నైపుణ్యాలను నేర్పించిన ఉపాధ్యాయులు గొప్ప వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, యూత్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగఫలితమే దేశానికి స్వాతంత్ర్యం

## డా॥ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ఫలితమే

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** ఆనాడు ఎందరో మహనీయుల త్యాగఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, స్వయం పరిపాలన కోసం పునాది వేసిన డా॥ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలితమేనని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పోలీసు, విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, ఇతర అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే రాష్ట్రం వినూత్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో గుర్తింపు లభిస్తుందని, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో ఏరియా వైద్య శాలను జిల్లా వైద్యశాలగా ఏర్పాటుచేసుకోవటమే కాకుండా నర్సింగ్ కళాశాలను మంజూరు చేసుకోగా 100 పడకల ఆసుపత్రి నుండి 330 పడకల ఆసుపత్రిగా చేసుకోవటం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రారంభించిన కంటివెలుగు కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఈ నెల 19న ప్రారంభించడం జరిగిందన్నారు. మన ఊరు, మన బడి కార్యక్రమం ద్వారా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని, ఆరుగాలం కష్టపడే రైతులకు వ్యవసాయ సీజన్‌లో వారికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. రైతుబంధును రైతు బ్యాంకు ఖాతాలోనే జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం సహకారంతో కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అధికారి నుండి కార్యాలయ అటెండర్ వరకు ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలను



అందచేశారు. అదేవిధంగా వేడుకలలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులచే దేశభక్తి గీత నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహశీల్దారు నాగభవాని, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.











# రిపబ్లిక్‌డే వేడుకల్లో కస్తూర్బా బాలికల ప్రతిభ

## జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం



**గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన రిపబ్లిక్‌డే ఉత్సవాల్లో గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా గిరిజన బాలికల గురుకులం బాలికలు తమ ప్రతిభను ప్రదర్శించారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన సా ంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా విద్యాశాఖ పక్షాన వీరు ప్రదర్శించిన గిరిజన సాంప్రదాయ దింసా నృత్యం ప్రథమ బహుమతి సాధించింది. కాగా ఉత్సవాల అనంతరం కస్తూర్బా గురుకులం బాలికలకు జిల్లా కలెక్టర్ శశాంక చేతుల మీదుగా షీల్డు, ప్రశంసాపత్రం బహుకరించగా వేడుకలు తిలకించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ఎస్పీ శరత్‌చంద్రపవార్, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్‌లు బాలికలను, గురుకులం ఎస్‌ఓ మేడ వసంతను అభినందించారు.

# ఖబర్దార్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## నిన్ను నిలబెట్టి బీఆర్ఎస్ గద్దెలు కూల్చే సత్తా బీజేపికి ఉన్నది

## -మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



**నడికూడ,ప్రభాతవార్త:**

ఖబర్దార్ ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి నిన్ను నిలబెట్టి బీఆర్ఎస్ జెండా గద్దెలు కూల్చే సత్తా బీజేపికి ఉన్నదని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.నడికూడ మండంలోని కంఠాత్మకూర్ గ్రామంలో బుదవారం అర్దరాత్రి బీజేపి పార్టీ జెండా గద్దెను గుర్తు తెలియని వారు ద్వంసం చేయడంపై బీజేపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామంలో బీజెపి జెండా గద్దెను నిర్మించి హుజురాబాద్ ఎమ్మెల్యే,బీజేపి రా ష్ట్ర నాయకులు ఈటల రాజేందర్ ఈ నెల 23 న జెండా ఆవిష్కరణ కూడా చేయడం జరిగింది.మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి,పరకాల నియోజక వర్గం ఇంచార్జ్ పెసరు విజయచందర్‌రెడ్డి గురువారం గ్రామంలో విలేకుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపి ఎదుగుదల చూసి ఓర్వలేక బీఆర్ఎస్ గూండాలు చేసిన పనేనని ఆరోపించారు.దీనితో గ్రామంలో బీజేపికి సింపతి ఇంకా పెరిగిందని ఈ గ్రామం నుండి బీజేపికి అత్యదిక ఓట్లు పడుతున్నాయని అన్నారు.ఖబర్దార్ ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి నిన్ను నిలబెట్టి బీఆర్ఎస్ గద్దెలు కూల్చే సత్తా బీజేపి పార్టీకి ఉన్నదని ఇకనైన బీఆర్ఎస్ నాయకులు చిల్లర పనులు మానుకోవాలని ఇలాంటి చర్యలు పునరావృతం అయితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్,మాజీ సర్పంచ్ సిరంగి సతీష్‌కుమార్,బిజేపి పరకాల మండల ప్రదాన కార్యదర్శి గాజుల నిరంజన్,ఉపాధ్యక్షుడు సంగా పురుషోత్తమ్,సీనియర్ నాయకులు భాస్కరాచారీ,నడికూడ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి,దివాకర్,బీజేపి నాయకులు సునిల్,బూత్ అద్యక్షులు ముత్యాల దేవేందర్,మరియు గ్రామ కమిటి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### చట్టపరమైన చర్యలు తీసుకుంటాం-సీఐ శ్రీనివాస్

కంఠాత్మకూర్ గ్రామంలో గుర్తు తెలియన వ్యక్తులు బీజేపి పార్టీ జెండా గద్దె ద్వంసం చేశారనే సమాచారం మేరకు పరకాల రూరల్ సీఐ శ్రీనివాస్,దామెర ఎస్సై అనిల్‌కుమార్‌లు పరిశీలించారు.గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగుండా చూసుకున్నామని ఏదైనా సామరస్యంగా చూసుకోవాలని అన్నారు.బీజేపి నాయకులు కూడా కలిశారని దీనిపై పూర్తి సమాచారం సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

# భద్రకాళి బండ్ పై 150అడుగుల జాతీయ జెండా ఏర్పాటు

## ఆవిష్కరించిన చీఫ్ విప్, లోక్‌సభ సభ్యులు, ముయర్ కుడా చైర్మన్ కమీషనర్



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

భద్రకాళి బండ్‌పై జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 150 అడుగుల జాతీయ జెండాను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, కమీషనర్ ప్రావీణ్య, కుడా చైర్మన్ సుందర్ రాజ్‌లు బుధవారం జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాల్గొని అట్టహాసంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మన దేశంలోనే అమలవు తుందన్నారు. కేవలం పక్షం రోజుల స్వల్ప కాల వ్యవధిలో 150 అడుగుల పోల్‌తో 48/32 సైజ్‌తో జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేసిన బల్దియా అధికారులు, నిర్వాహకులకు కాంట్రాక్టర్లను మేయర్ అభినందించారు. అనంతరం లయోలా పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన ప్లాస్టిక్ నిర్మూలనపై చైతన్యపరిచే నృత్యం ఆహుతులను ఆలోచింపజేసింది. నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను, పాఠశాల యాజమాన్యాన్ని చీఫ్ విప్, మేయర్‌లు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు బల్దియా అధికారులు సిబ్బంది కాంట్రాక్టర్లు, పాల్గొన్నారు.



# వరంగల్ తూర్పులో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పోరేటర్లు, ఉద్యమకారులు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగురవేసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, పలు డివిజన్ల కార్పోరేటర్లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ అజంజాహి మిల్స్ మైదానంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మినీ వ్యాన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో కార్పోరేటర్లతో పర్యటించి 18వ డివిజన్‌లోని చెన్నారెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన భారీ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నగరంలో గురువారం జరిగిన గణతంత్ర వేడుల్లో భాగంగా 12,13,22,24,25,26,27,28 డివిజన్లలోని స్థానిక కార్పోరేటర్లు స్థానికులు, ముఖ్యనాయకులు ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన జాతీయ గీతం ఆలపించి జెండా వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కావటి కవిత, సురేష్ జోషి, బస్వరాజు కుమారస్వామి, ఆకుతోట తేజస్విని శిరీష్, బస్వరాజు శిరీష శ్రీమాన్, బాలిన సురేష్ చింతాకుల అనిల్, గందె కల్పన నవీన్, వస్కుల బాబు, ఉద్యమకారులు డివిజన్ల అధ్యక్షులు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, స్థానికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










# స్మార్ట్‌సిటీ కుంభకోణం నిగ్గు తేల్చండి

## విధ్యాలయాల నిధులు కాజేసిన గుత్తేదార్

## వత్తాసు పలికిన అధికారులు ప్రజా ప్రతినిదులు

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్



వరంగల్ ప్రభాతవార్త జనవరి 26:

గ్రేటర్ వరంగల్ మహారగరంలోని విధ్యాలయాల అభివృద్దికోసం విడుదల చేసిన స్మార్ట్ సిటీ నిధులు దుర్వినియోగం అయ్యాయని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్ అన్నారు. స్మార్ట్ సిటికింద జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రదాన అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం స్కూల్ విద్యార్థుల అధివృద్ధికోసం విడుదల చేసిన నిధులను అభివృద్ధికి ఉపయోగించ కుండా బిల్లులు పెట్టి స్వాహా చేశారని అన్నారు. నగరంలోని 37పాఠశాలలకు కనీస సౌకర్యాలకోసం విడుదల చేసిన 9కోట్ల నిధులను నామమాత్రంగా పది శాతం కూడా పనులు చేయకుండా తొంభై శాతం దుర్వినయోగం చేసి పంచుకున్నారని అరోపించారు. పేద విధ్యార్థుల పాఠశాలల టాయిలెట్ల కోసం విడుదల చేసిన నిధులు దుర్వినియోగం చేశారని నగరంలోని సగం పాఠశాలల్లో కనీస సౌకర్యాలు, టాయిలెట్లు కూడా లేవని అన్నారు. నిధులు విడుదల చేసిన ప్రతి స్కూల్‌లో అభివృద్ధి జరిగిన తర్వాత స్కూల్ హెడ్‌మాస్టర్ అక్యూపెన్సీ పై సంతకం చేసిన తర్వాతనే పై అదికారులు సంతకాలు చేయాల్సి ఉంటుందని అటు పిమ్మటనే బిల్లులు విడుదల అవుతాయని అన్నారు. పనులు చేయకుండానే బిల్లులు కాజేస్తే స్కూల్ అధ్యాపకులు సంతకం లేకుండా బిల్లులు వస్తాయా లేదా అందరి పాత్ర ఉందా అనే కోనంలో విచారణ జరిపి నిందుతులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో టిడిపి యువజన విభాగం నుండి ఉమ్మడి జిల్లా స్థాయిలో ఉద్యమం ఉద్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వర్ధన్నపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ చాడ మరియ, టిడిపి సీనియర్ నాయకులు పిట్ట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ కాలును అమర్చిన ఆలయ ఫౌండేషన్ సంస్థ



కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 26:

కమలాపూర్ మండల గ్రామానికి చెందిన కుక్కల కోంరయ్యకు ఆలయ ఫౌండేషన్ సంస్థ ఆద్వర్యంలో కృత్రిమ కాలును అమర్చినట్లు సంస్థ వ్యవస్తాపక అధ్యక్షుడు పరికి పండ్ల నరహరి, ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదు గుణసాగర్ నేత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుక్కల కొంరయ్య అనే రైతు ప్రమాదావాశాత్తు తన ఎడమ కాలును రోల్పోవడం జరిగిందని అన్నారు. స్థానిక ప్రజల సలహా మేరకు వారు తమని సంప్రదిండాడని హైద్రాబాద్ భగవాన్ మహావీర్ ట్రస్టు సౌజన్యంతో కృత్రిమ కాలును అమర్చినట్లు తెలిపారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలల్లో వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, ఉత్తర తెలంగాణలో చాలా వరకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహంచిమని అన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉచిత వైద్య శిభిరాలు తలసేమియా రోగుల కోసం ప్రత్యేకంగా రక్తదాన శిభరాలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన శ్రీనివాస్ యాదవ్, జిడి.రాజు, పేరబోయిన నాగరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి వైద్యాధికారికి కలెక్టర్‌చే బెస్ట్ అవార్డ్



ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 26:

మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యాధికారి డా.ఇంతేదార్ అహ్మద్‌కు 74వ గణతంత్ర వేడుకల సంధర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, సిపి.ఎవి రంగనాథ్, జడ్పి చైర్మన్ మారెపల్లి సధీర్ కుమార్ చేతుల మీదుగా బెస్ట్ ఆవార్డు అందుకున్నారు. ఈ సంధర్భంగా డా.ఇంతేదార్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పేద ప్రజలకు అందిస్తున్న వైద్య విదానంలో డాక్టర్లు, ల్యాబ్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు ఆశాలు అందిస్తున్న సేవలు మరవ లేనివని అన్నారు. ఈ ఆవార్డు రావడానికి వైద్య వృత్తిలో సహకరించిన తోటి సిబ్బందికి ఎస్ఎచ్‌వో కలీల్ జావేద్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

# మెగాస్టార్ అంటేనే ఒక బ్రాండ్

## ఆరు దశాబ్దాలుగా అభిమానుల గుండెల్లో తగ్గని ఇమేజ్

## వరంగల్‌లో వీరయ్య విజయ విహారం సభ అభినంద నీయం

## మళ్ళై ఐదు ఏళ్ళ కల సాకారం నేరవేరింది

## ఆల్ ఇండియా చిరు ఫ్యాన్స్ ఉపాద్యాక్షుడు కరాటే ప్రభాకర్

వరంగల్ ప్రభాతవార్త జనవరి 26:

మెగాస్టార్ చిరంజీవి అంటే సౌత్ నార్త్ ఇండియాలో తెలియని వారు ఉండరు అనడానికి అతిశయోక్తి లేదని ఆల్ ఇండియా చిరు ఫ్యాన్స్ ఉపాద్యాక్షుడు, వరంగల్ జిల్లా మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ అధ్యక్షులు కరాటే ప్రభాకర్ అన్నారు. చిరంజీవి నటించిన 153వ చిత్రం వాల్తేరు వీరయ్య విజయ సభను వరంగల్ నిర్వహిస్తున్న సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్‌లో చిరంజీవి అభిమాన సంఘం ఏర్పాటు చేసి సమారు 35 ఏళ్లు అవుతుందని అన్నారు. ఇప్పటి వరకు విధ్యా, వైద్యం ఆర్దకంగా సామాజికంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని ఎప్పటికీ నిలిచిపోయే సేవా కార్యక్రమాల్లో రక్తదానం కరోన కాలంలో ఆక్సిజన్ సరఫరా ఉమ్మడి రాష్ట్రాల్లో చిరస్థాయిగా నిలిచి పోతాయని అన్నారు.

### 35ఏల్ల కల సాకారం:

చిరంజీవి అభిమాన సంఘం ఏర్పాటు నుండి విజయ యాత్రకు, సభలకు వరంగల్ కు చిరంజీవిని తీసుకు రావాలని మూడు దశాబ్దాలుగు ప్రయత్నాలు చేస్తుంటే ఈ చిత్రంతో ఆ కల నేరవేరిందని అన్నారు. గతంలో సంచలనం సృష్టించిన మెగా చిత్రం స్టేట్ రౌడీ విజయోత్సవం సంధర్భంగా వరంగల్‌కు రావాల్సి ఉండేది అప్పుడ అని వార్యక కారణాల వలన అప్పుడు ప్రోగ్రాం క్యాన్సల్ అయిందని తెలిపారు. ఎట్టకేలకు వీరయ్య విజయ విహారంతో నాకల సాకారం అయ్యిందని తను చిరంజీవి కటుంభంలో ఒక సభ్యుడిగా ఉండడం మాటల్లో చెప్పలేని సంతోషంగా ఉందని అన్నారు.



### ..చిత్ర యూనిట్‌కు స్వాగతం:

వాల్తేరు వీరయ్య చిత్రం విజయ విహారానికి వస్తున్న చిత్రం యూనిట్ నటులు హీరో చిరంజీవి, రవితేజ, హీరోయిన్ శృతిహాసన్ డైరెక్టర్ నిర్మాతలు సహ నటులకు వరంగల్ ప్రజలు అభిమానులు ఘనంగా స్వాగతం పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 28న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో 4గంటలకు నిర్వహించే సభకు భారీగా అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. సభలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అభిమానులు ప్రతి ఒక్కరూ ఓ సైనికుడిలా కాపలా కాయాలని సభను విజయవంతం చేసి వరంగల్‌కు ప్రత్యేక గుర్తింపు తీపుకు రావాలని కోరారు.




# ఎమ్మెల్యే చల్లా పరామర్శ

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బండి ప్రవీణ్,కౌకొండ గ్రామంలో మృతి చెందిన ఉప సర్పంచ్ ముక్కెర సరేష్ తల్లి కొమురమ్మ పార్ధీవ దేశాలను ఎమ్మెల్యే సందర్శించి నివాలులర్పించారు.అదేవిదంగా కొద్ది రోజుల క్రితం రాయపర్తి గ్రామంలో మృతి చెందిన పున్నం బొందయ్య కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.



# వృత్తిలో అంకితాభావం ఉంటేనే ప్రశంశలు

## మిల్స్‌కాలని ఇన్స్‌పెక్టర్ ముస్క శ్రీనివాస్

వరంగల్ క్రైం ప్రభాతవార్త జనవరి 26:

చేసే వృత్తిలో అంకితాభావం ఉంటేనే ఉన్నతాదికారులు సమాజం ప్రశంసిస్తుందని మిల్స్‌కాలని ఇన్స్‌పెక్టర్ ముస్క శ్రీనివాస్ అన్నారు. 74వ గణతంత్ర వేడుకల సంధర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, సిపి.ఎవి రంగనాథ్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయి ఆవార్డు అందుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాదికారుల సలాహాలు చేసే పనిలో దైవత్వాన్ని చూసినప్పుడే ప్రత్యేక గుర్తింపు లబిస్తుందని అన్నారు. వృత్తి రీత్యా యేజిల్లాలో విదులు నిర్వహించినా సంయమనంతో పాటు అంకితాభావంతో పని చేశానని ఆవార్డులు అభినందనలు కంటే సంతృప్తిగా డ్యూటీ చేయడమే ఇష్టం అని తెలిపారు. కింది స్థాయి అధికారులు సబ్బంది పై స్థాయి అధికారులు సలాహాలు సూచనలు కారనంగాణే ఏ అధికారికి అయినా గుర్తింపు ఉంటుందని ఈ ఆవార్డు రావడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహాకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సంధర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జనగామ టౌన్, జనవరి26 ప్రభాతవార్త :** జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలకేంద్రాలలోని కార్యాలయాలు, అన్ని గ్రామాల్లోని జీపీ కార్యాలయాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని జనగామ కోర్టులో, ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన కార్యాలయాలు ప్రధాన కూడళ్లలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**– స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యే రాజయ్య ఆవిష్కరించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ గుజ్జరి రాజు, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రఘుచందర్, పోలీస్‌స్టేషన్లఓ సీఐ అల్లె రాఘవేందర్, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో చంద్రన్‌కుమార్, డీఎల్‌పీవో కార్యాలయంలో డీఎల్‌పీవోవెంకట ప్రసాద్, స్థానిక జీపీలో సర్పంచ్ టి.సురేష్ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖగట్టయ్య, ఎంపీటీసీలు బూర్ల లలతాశంకర్, గుర్రం రాజు, గన్నునర్సింహులు, సింగపురం దయాకర్, చల్లా చందర్‌రెడ్డి, మాచర్ల గణేష్, ఎంపీవో సుధీకర్‌కుమార్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, ఈవోలు సత్యనారాయణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

**–పాలకుర్తిలో..:**

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో జాతీయజెండా ఆవిష్కరణ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అశోక్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ విశ్వే శ్వర్, పీహెచ సీలో వైద్యాధికారి లింగమూర్తి, సొసైటీ క్యాష్ కౌంటర్ కార్యాలయంలో సీఈవో సత్యనారాయణరెడ్డి, పాలకుర్తి, చెన్నూరు హాస్టల్‌లో వార్డెన్లు, వెలుగు గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మి, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ప్రత్యే కాధికారి నవీన్, దేవస్థానం ఆవరణలో చైర్మన్ రామచంద్రయ్య శర్మ, గ్రాంథాలయంలో ఇన్‌చార్జి కమ్మగాని శ్రవణ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు నవీన్‌కుమార్, కాంనరగెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బీజేపీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, అన్నిగ్రామ పంచాయతీలలో ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు జాతీయ జెండాలను ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీకోఆప్షన్ సభ్యు డు మదార్, వైస్ ఎంపీపీ శారద, ఎంపీటీసీలు మాటూరి యాకయ్య, చత్రు నాయక్, కళింగ రావు, పురుషోత్తం, పుష్పలీల, రాపాక సత్య నారాయణ, జలగంకుమార్, హేమలత, భాస్కర్, చంద్రయ్య పాల్గొన్నారు.



**–జఫర్‌గడ్‌లో..**

మండలంలోని అన్నిగ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాలలో గణతంత్ర దినత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ మాధవ్‌గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వప్న, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ దీపి, సామాజిక ఆస్పత్రిలో డాక్టర్ రాజు, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, తెరాస అధ్యక్షులు జయపాల్రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షులు రేవూరి రమేష్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, ఎంపీపీ రడపాక సుదర్శన్, అధికారులు పాల్గొన్నారు.

**–కొడకండ్లలో..:**

మండలంలోని గ్రామాల్లో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో , ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సంబంధిత ఉపాధ్యాయులతోపాటు మండలకేంద్రంలోని కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో కోలా చంద్రమోహన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కొమురెల్లి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేంద్రనాయక్, ఎంపీపీ జ్యోతి రవీంద్రనాయక్, ఎస్‌టీవో కార్యాలయంలో రాము, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో , ఆస్పత్రిలో డాక్టర్ నవీన్‌కుమార్, పీఏసీఎస్‌లో డీసీసీబీ వైస్‌చైర్మన్ కెవిఆర్, తెరాస పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు సిందెరామోజీ, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆయా పార్టీ అధ్యక్షులు, ఆటోస్టాండ్‌లలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**–రఘునాథపల్లిలో..**

మండలంలోని వివిధ గ్రామాలతోపాటు మండలకేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎన్.వీరేందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎండి హషీం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండి.అన్వర్, ఇందిరగాంధి విగ్రహం వద్ద కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిర జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జిల్లాసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, వైస్ ఎంపీపీ రంగమ్మ, కోళ్లరవిగౌడ్, గాదె మహేందర్‌రెడ్డి, కావటి భాస్కర్, వివిధ గ్రామాల ఎంపిటీసీలు అల్లిబిల్లి కృష్ణ, ఉష, సోమనాథం, పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**–దేవరుప్పులలో..**

గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తాటి సురేష్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, పోలీన్‌స్టేషన్‌లో ఎస్ఐ రమేష్‌నాయక్, వివిధ పార్టీల మండలపార్టీ అద్యక్షులు, గ్రామాల్లో గ్రామపంచాయతీలో కార్యదర్శులు, యువజన సంఘాల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపు రాజకీయాలు చేస్తే ఉపేక్షించేది లేదు

**-హాత్ సే హాత్‌జోడోను జయప్రదం చేయాలి - ఎమ్మెల్యే అవినీతిని అరికట్టేది కాంగ్రెస్‌పార్టీ -టీపీసీసీ ర్త్రాష ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర**



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి26 ప్రభాతవార్త :** గ్రూపు రాజకీయాలు చేసేవారు కాంగ్రెస్‌పార్ట కాదని అలా ఎవరైనా చేస్తే ఉపేక్షించేది లేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర హెచ్చరించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్‌పార్టీ జెండాఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా డివిజన్‌కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇందిర మాట్లాడారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు రాహుల్‌గాంధీ తలపెట్టిన హాత్‌సే హాత్ జోడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామగ్రామాన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 6న పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టబోయే పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికల ముందు వచ్చి ఎన్నికల తరువాత కనబడకుండా వెళ్లే వారిని నమ్మవద్దని ఎమ్మెల్యే అవినీతిని ప్రశ్నించేంది కాంగ్రెస్‌పార్టీ మాత్రమేనన్నారు. కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ అదినాయకత్వం ఇచ్చిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేశారని, కాంగ్రెస్‌పార్టీలోకి రావాలని చాలామంది చూస్తున్నారన్నారు. నియోజకవర్గంలో దళితులు 40వేల కుటుంబాలు ఉంటే ఒక్కరికి కూడా ఎమ్మెల్యేన్యాయం చేయలేదని విమర్శించారు. దళితబంధు విషయంలో స్థానిక ఎమ్మెల్యే అవినీతి తారాస్థాయికి చేరిందన్నారు. అందరం కలిసికట్టుగా పార్టీబలోపేతానికి కృషిచేయాలని ఆమె కోరారు. మండలఅధ్యక్షులకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులకు తెలియకుండా ఎవరుకూడా సమావేశాలు నిర్వహించరాదని, ఒకవేళ అలా చేస్తే పార్టీపరంగా చర్యలు ఉంటాయని, వేరే నియోజకవర్గం వారు ఈ నియోజకవర్గంలో వేలుపెడితే వారి తాట తీస్తామని హెచ్చరించారు. టీపీసీసీ సభ్యులు గంగారపు అమృతరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో కలిసి ఉన్న తమను సీజనల్ బెగ్గర్స్, కోవర్టులు వచ్చి విడదీయడానికి కుట్రచేస్తూ ఉంటారని అలా రిపీట్ అయితే అటువంటివారిని తరిమికొడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్‌చందర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మహిళ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, నాయకులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## బాధిత కుటుంబానికి మంత్రి ఆర్థికసాయం



**పాలకుర్తి, జనవరి26 ప్రభాతవార్త :** మండలంలోని పెద్దతండా(కె) గ్రామానికిచెందిన మురళి-స్వర్ణ దంపతులు ఇరువురు ఇటీవల మూడురోజుల వ్యవధిలో మరణించడంతో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం పెద్దతండ(కె)లో రూ.50వేలు ఆర్థికసాయాన్ని ప్రజాప్రతినిధులకు అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడురోజుల వ్యవధిలోనే భార్యభర్తలు మృతిచెందడం బాధాకరమని ఆయన అన్నారు. వారి కుటుంబానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపఆరు. గ్రామాలలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా తనను కలవాలన్నారు. ఆయన వెంట గ్రామసర్పంచ్ లావుడ్య శాంతి, ఎంపీటీసీ లలిత, నాయకులు లావుడ్య దేవానాయక్, లావుడ్య దేవేందర్, మంగ సోమయ్య, శ్రీనివాస్ నాయక్, సురేష్ తదితరులు ఉన్నారు.

## మనోజ్‌రెడ్డిని పరామర్శించిన జడ్పీచైర్మన్



**చిల్పూర్, జనవరి26 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలోని శ్రీపతి పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మనోజ్‌రెడ్డి ఇటీవల శస్త్రచికిత్స జరిగి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న తరుణంలో మనోజ్‌రెడ్డిని గురువారం జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, గ్రామసర్పంచ్ రాజ్‌కుమార్ ఉన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న కోటలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**రఘునాథపల్లి, జనవరి26 ప్రభాతవార్త :** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలోని ఖిలాషాపురం గ్రామంలోని సర్దార్ సర్వాయిపాపన్న కోటలో నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న కోటలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మాట్లాడారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే రాజయ్య చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు,కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్‌సెవెల్లి సంపత్,మడ్లపల్లి సునీత, ముసిపట్ల విజయ్, మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ నామాల బుచ్చయ్య, జిల్లారైతుసమన్వయ సమితి సభ్యురాలు దొనికెల రమాదేవి, కావటి రాజయ్య, హరీష్‌గౌడ్, నర్ర అశోక్, జిల్లా యువజన నాయకులు కుర్ర కమలాకర్ గౌడ్ పాల్గొన్నారు.

## తాటిచెట్టుపైనుంచి పడి గీతకార్మికుడి మృతి



**చిల్పూర్, జనవరి26 ప్రభాతవార్త :** తాటిచెట్టుపైనుంచి పడి గీతకార్మికుడు మృతిచెందిన సంఘటన గురువారం జరిగింది. చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామానికిచెందిన ఈదులకంటి కుమారస్వామి(45) రోజువారి వృత్తిలో భాగంగా కల్లుగీసేందుకు గాను గురువారం కొమ్ముగుట్ట దగ్గర తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారిపోవడంతో కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. కుమారస్వామికి భార్య పుష్పలత, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉంది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-గ్రామగ్రామాన ఎగిరిన జాతీయ పతాకం**

**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త**

కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహాదేవపూర్, పలిమెల మండలాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాలు, యువత ఆదరూ నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా గ్రామాల్లో మువ్వన్నెల జెండా ఎగిరింది. కాటారం మండల కేంద్రంలో డీఎస్పి గడ్డం రామ్మోహన్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జీవాకర్ రెడ్డి, ప్రయివేటు పాఠశాలలో ఆయా కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్‌లు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు, ఆయా రాజకీయ పార్టీల మండలాల అధ్యక్షులు, యువకులు, స్వచ్ఛంధ సంస్థలు తదితరులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర వేడుకల గురించి, అభివృద్ధి పనుల గుర్చి వివరించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, యువత, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**మల్హర్‌లో...**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తహశీల్దార్ కార్యాయలంతో పాటుగా మండల పరిషత్ కార్యాయలంలో ఎంపిడిఒ నర్సింహమూర్తి, కొయ్యూర్ ఠాణాతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, సర్పంచ్‌లు సుంకరి సత్యనారాయణ, సిద్ది లింగమూర్తి, విజయ-నాగేశ్వరరావు, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, తహశీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపిడిఓ నర్సింహామూర్తి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రవీణ్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం కుమారస్వామి, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



**మహాముత్తారంలో...**

మహాముత్తారం మండలంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, సర్పంచ్‌లు తదితరులు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ పాలకుర్తి మాధవి, ఎంపిడిఓ యేలేశ్వరం రవీంద్రానాథ్, మహాముత్తారం సర్పంచ్ మండల లత-రాజిరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్, జెడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయులు అనిల్, వైద్యాధికారి సందీప్, కస్తూరిబా ప్రిన్సిపాల్ రమాదేవి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఆయా పార్టీల మండల అధ్యక్షులు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సునీల్ రెడ్డిచే కేక్ కట్ చేపించి స్వీట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి సకినారం శ్రీహరి, ఉపాధ్యక్షులు పర్తిరెడ్డి హన్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జిల్లాల శ్రీశైలం, ఎస్సీ మోర్చా



అధ్యక్షుడు కొలుగూరి రవీందర్, నాయకులు ఉడుముల వెంకట్ రెడ్డి, వేముల లింగయ్య, మెరుగు రాజయ్య, మల్కా మధుసూదన్ రావు, షేక్ సిజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో వార్షికోత్సవ పూజలు

**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం అయ్యప్ప స్వామి ఆలయం ప్రతిష్ఠించి 16సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఆలయంలో వార్షికోత్సవ ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదేవిధంగా వసంత



పంచమిన ఆలయం ప్రతిష్ఠించిన రోజు కావడంతో ఆలయంలోని స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేసి అలంకరణతో విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్ గుప్తా తెలిపారు. ఈకార్యక్రమంలో అర్చకులు గండూరి భాను ప్రసాద్ శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షులు బచ్చు ప్రకాష్, పెండ్యాల రంజిత్ కుమార్, బీరెల్లి అంజయ్య, ముష్కమల్ల సత్యం, సదాశివ్, దుర్గం వెంకటేష్, శ్రీనివాస్, సతీష్, రాజానారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**మహాముత్తారం, జనవరి 26, ప్రభాతవార్త**

మండలంలోని పోలారం గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల సరిత-తిరుపతి ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలారం గ్రామానికి చెందిన బట్టు నాగరాజును శాలువాతో ఘనంగా సన్మానించినట్లు సర్పంచ్ తెలిపారు. ఇంటింటా



ఇన్నోవేటర్ రాష్ట్ర అవార్డు గ్రహీతగా గుర్తించినందున సర్పంచ్ ఆధ్వర్యంలో శాలువా, పూలగు చ్ఛాలతో ఘనంగా సన్మానించినట్లు సర్పంచ్ సరిత-తిరుపతి తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, యువకులు, పాల్గొన్నట్లు తెలిపారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత

**-మహేష్ దంపతులను సన్మానించిన ఆలయ కమిటీ**

**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా గురువారం శంకరాంపల్లి గ్రామానికి చెందిన సుంకె లక్ష్మీ-మహేష్ పటేల్(కానిస్టేబుల్) దంపతులు రూ.5,016 ల విరాళాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆలయ పున్నిర్మాణ కమిటీ సభ్యులు మహేష్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు కొట్టె శ్రీహరి, తోట జనార్దన్, కొట్టె జనార్దన్, బుర్ర లక్ష్మన్ గౌడ్, మంత్రి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌ను పరామర్శించిన సంఘం నాయకులు

**బచ్చన్నపేట, జనవరి26 ప్రభాతవార్త :**

తెలంగాణ పంబాల కులవృత్తినత కళాకారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి శ్రీనివాస్ తండ్రి మరణించినందున తెలంగాణ పంబాల కులవృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ గురువారం ఆయన స్వగ్రామమైన పోచన్నపేటకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సుద్దాలకుమారస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల పాండు, ఉపాధ్యక్షుడు పల్లెర్ల కమలాకర్, కోశాధికారి బత్తుల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల భూపాల్‌రాజు, పగడిపల్లిసుధాకర్, ఇమ్మడి భాస్కర్, జాజాల బాలయ్య తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా శ్రీనివాస్ కుటుంబానికి రాష్ట్ర కమిటీ ఎల్లవేళలా అండగాఉంటామని, వారి తండ్రి ఆత్మకు శాంతిచేకూరాలని కోరుకుంటు ప్రగాఢసానుభూతి తెలియచేశారు.




## ఉత్తమ ఉద్యోగిగా ఎంపిడిఓ రవీంద్రానాథ్

**-కలెక్టర్‌చే అవార్డునందుకున్న ఎంపిడిఓ**

**మహాముత్తారం, జనవరి 26, ప్రభాతవార్త**



మహాముత్తారం ఎంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్ గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఎంపిడిఓగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారికి అవార్డును అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణి తదితరులు ఉన్నట్లు తెలిపారు.

## బహుమతులకు ఆర్థిక చేయూత

**-కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల సిబ్బంది**

**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త**



కాటారం మండలంలోని ఆదివారంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మోహన్ రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గుండ్లపెల్లి రాజయ్య, గుండ్లపెల్లి శ్రీనివాస్‌లు ఆర్థిక చేయూతనిచ్చి సహకరించినట్లు పాఠశాల ఉపాధ్యా యులు రేపాల వేణు గోపాల్ తెలిపారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ఇతరుల సమక్షంలో బహుమతులను ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దంద్రు కిష్టమ్మ, ఉపసర్పంచ్ దుర్గం సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి పెంచల సతీష్, ఎస్ఎంసీ ఛైర్మన్ ఆకుదారి శంకరయ్య, కారోబర్ రవి, వార్డు సభ్యులు, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీసెల్ వైస్ ఛైర్మన్‌గా బొడ్డు మల్లయ్య



**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త**

ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచనల మేరకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, తెలంగాణ సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కలు కాటారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిపి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొడ్డు మల్లయ్యను తెలంగాణ రాష్ట్ర ఎస్సీసెల్ కాంగ్రెస్ వైస్ ఛైర్మన్‌గా నియమించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈమేరకు శ్రీధర్‌బాబు నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, కార్యదర్శి ఐత రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు కదారి విక్రమ్, ఎంపిటీసీలు రూప-ఒసింగ్,, రవీందర్‌రావు, సర్పంచ్‌లు రఘురాం నాయక్, శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చీర్ల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణ మనందరి బాధ్యత

**-నూతన గనుల ఏర్పాటుతో ఏరియా అభివృద్ధి**

**- సింగరేణి లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**భూపాలపల్లి, జనవరి 26,, (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సంస్థ మనుగడ కోసం మనందరం పాటు పడాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి ఆద్వర్యంలో నిర్వహించిన గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జీఎం కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు జాతీయ పతాకంను అవిష్కరించారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా ఉత్తమ సేవలను అందించిన వివిధ డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన ఉద్యోగులు, అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జీఎం శ్రీనివాసరావు ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ పటిష్టతకు కారణమైన కార్మికులకు యాజమాన్యం ప్రతి ఏటా లాభాల వాటాను దేశంలోని ఏ ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు చెల్లించని విధంగా అందజేయటం జరుగుతుందని వెల్లడించారు. ఇందులో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో 30 శాతం వాటాను అందజేయటం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన అనంతరం సింగరేణి పరిశ్రమలో లాభాల వాటాను పెంచుకుంటు కార్మికులకు వాటాను పంపిణీ చేయటం జరిగిందని అన్నారు. సింగరేణి సంస్థ తన స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల కంటే మెరుగైన లక్ష్యాలను సాధిస్తూ బంగారు తెలంగాణ సాధనలో ముందున్నదని వెల్లడించారు. సుమారు 134 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి 24 అండర్‌గ్రౌండ్, 18 ఓపెన్‌కాస్టు గనులతో సుమారు 43 వేల మంది ఉద్యోగులతో మెరుగైన అభివృద్ధిని సాధిస్తూ దేశంలో ముందంజలో ఉందని, ఇందుకు మనందరం గర్వపడాలని అన్నారు. ప్రతి ఏటా రికార్డులను సొంతం చేసుకుంటూ నూతన ఒరవడితో ముందుకు సాగుతుందని, బొగ్గు వినియోగదారులకు నాణ్యత కలిగిన బొగ్గును అందిస్తూ దేశంలో అగ్రగామిగా నిలవటం సంతోషకరమన్నారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పాదన, సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసి దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలవటం మనందరికి గర్వకారణమని అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని గనులు నష్టాలతో నడుస్తున్నప్పటికి బొగ్గు ఉత్పత్తితో పాటు కార్మిక సంక్షేమంకు సంస్థ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా నూతనంగా 994 క్వార్టర్స్ నిర్మాణం జరుగుతుండగా త్వరలో కార్మికులకు అందజేస్తామని వెల్లడించారు. సింగరేణి కార్మికుల కోసం సీఎం కేసిఆర్ అనేక వరాలను ఇవ్వటం జరిగిందని భూపాలపల్లి ఏరియాలో కార్మికుల సౌకర్యం కోసం ఇప్పటికే పలు సదూపాయాలను కల్పించటం జరిగిందని అన్నారు. కార్మికులకు అవసరమైన క్వార్టర్స్‌ను సీఎం చొరవతో నిర్మించటం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా కార్మికుల కోసం ఇతర సదూపాయాలను కల్పించటం జరుగుతుందని ఎంఎల్ఏ వెల్లడించారు. మౌళిక సదూపాయల కల్పనతో పాటు ఇతర సౌకర్యాలను సీఎం సహకారంతో చేయటం జరుగుతుందని జీఎం వివరించారు.

**-గనుల వద్ద వేడుకలు....**

గణతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని పలు గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నిర్వహించిన ఉత్సవాల్లో అధికారులు, ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ఏరియాలోని కేటికే 1,5,6,8,ఓసీపీ02,03, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయా గనులకు చెందిన అధికారులు జాతీయ పతాకంను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఇదిలా ఉండగా భూపాలపల్లి ఏరియాకు ఉత్తమ కార్మికులుగా ఎంపికైన కార్మికులను ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ ఏడాది ఉత్తమ కార్మికులుగా ఎంపికైన వారు కేటికే 1వ గని నుండి గడిపే చక్రపాణి, బంగారు కుమారస్వామి, కేటికే 5లో అంకం శ్రీనివాస్, సిహెచ్ రమేష్‌రెడ్డి, కేటికే 6లో తోడే రాజన్న, కాగితపు సుమన్, కేటికే ఓసీపీ 02 పిల్లల కుమారస్వామి, అల్లి చేరాలు, కేటికే ఓసీపీ 03లో పొన్నం గోపాల్, వంజాల కనకయ్య, బెస్ట్ సింగరేణియన్‌గా కేటికే 8 ఇంక్లయిన్ డి భాస్కర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం వెంకటయ్య, గ్రూప్ ఆఫ్ ఏజంట్ టి వెంకట్రామిరెడ్డి, ఎన్ వెంకటేశ్వర్‌రావు, సురేఖ, పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం, డిజిఎం సివిల్ సత్యనారాయణ, డిజిఎం కవీంద్ర, ఏజిఎం రామలింగం, జోతి, శివకేశవరావు, శ్యాంప్రసాద్, వసంత్‌రావు, సాదన్, శ్రీనివాసకుమార్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు చెందిన నాయకులు రత్నం సమ్మిరెడ్డి,మోటపలుకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకోగా, పలు రంగాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు.

# ఘనంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

**భూపాలపల్లి, జనవరి 26, (ప్రభాతవార్త)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గణతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు కార్మిక సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కార్యాలయాలు, వాడవాడల్లో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భవేష్‌మిశ్రా, క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్పన్ జక్కు శ్రీహర్షిణి, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సురేందర్‌రెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఎం కార్యాలయంలో డాక్టర్ శ్రీరాం, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండి ఇక్బాల్, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, ది కాకతీయఖని లారీ యజమానుల సంఘం కార్యాలయం, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా రవాణ కార్యాలయంలో వేణు, సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ రాములు, సర్కిల్ కార్యాలయంలో సీఐ రాజిరెడ్డి జాతీయ పతాకంను ఎగురవేశారు.



**బిఎంఎస్ ఆద్వర్యంలో :** బిఎంఎస్ బ్రాంచీ కార్యాలయంలో బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ జాతీయ పతాకంను ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో నాయకులు రేణికుంట్ల మల్లేష్, పాండ్రాల మల్లేష్, బోయిన వెంకటస్వామి, అటుకుల రాజిరెడ్డి, బత్తుల స్వామి, సదానందం, ఎండి యూసుఫ్, దామోదర్‌రావు, ఓరం లక్ష్మణ్, రఘువతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీజేపి ఓబీసీ ఆద్వర్యంలో :** బీజేపి సీనియర్ నాయకులు ఓబీసీ జిల్లా అద్యక్షులు దొంగల రాజేందర్ జాతీయ పతాకంను ఆవిష్కరించగా నాయకులు నాంపల్లి కుమార్, తాండ్ర హరీష్, ఆసం సురేష్, అర్జున్, అశోక్, సాగరాచారి, కుమార్, దొంగల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సింగరేణి ఆద్వర్యంలో :** సింగరేణి జీఎం కార్యాలయంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఆయా గనుల వద్ద గనుల మేనేజర్‌లు జాతీయ జండాను ఎగురవేయగా అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు జండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## భారీగా పెరిగిన తపాలా వడ్డీ రేట్లు

**భూపాలపల్లి, జనవరి 26, (ప్రభాతవార్త)**



తపాల శాఖ ద్వారా అందిస్తున్న పొదుపు పథకాలకు 2023 మొదటి త్రైమాసికంలో వడ్డీ రేట్లను సవరించటం జరిగిందని భూపాలపల్లి తపాల శాఖ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్ తెలిపారు. పట్టణంలోని తపాల పోస్ట్ ఆఫీస్‌లో సవరించిన వడ్డీ రేట్ల విషయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తపాల పొదుపు ఖాతాపై 4, రికరింగ్ డిపాజిట్‌పై 5.8, సుకన్య సమృద్ది యోజనపై 7.6, కిసాన్ వికాస్ పత్రంపై 7.2, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాపై 7.1, మంత్లీ ఇన్కమ్ స్కీంపై 7.1, 1 సంవత్సరం టైమ్ డిపాజిట్‌పై 6.6, 2 సంవత్సరం టైమ్ డిపాజిట్‌పై 6.8, 3 సంవత్సరాల టైమ్ డిపాజిట్‌పై 6.95 సంవత్సరాల టైమ్ డిపాజిట్‌పై 7.0, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై 7.1, సీనియర్ సిటిజన్స్ సేవింగ్ స్కీంపై 8.0 వడ్డీని చెల్లించటం జరుగుతుందని వెల్లడించారు. కాగా సవరించిన వడ్డీ రేట్ల విషయంలో ఈనెల 28, 30 తేదీలలో మహా మేళా కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ ఖలీల్ పాష, ఎంఠ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పర్వతగిరి, జనవరి 26, (ప్రభాతవార్త)**

పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వడ్లకొండ గ్రామ సర్పంచ్ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అందగాని రాజుయాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అత్తి రేవతికుమార్, ఉపసర్పంచ్ పంతంగి ఉప్పలయ్య, మాజీ ఎంపిపి వల్లందాస్ రంగయ్య, మాజీ విద్య కమిటి చైర్మన్ జుట్టు కొండ రమేష్, బిఆర్ఎస్ మండల నాయకులు కరిముల్లా దుర్గారావు, రైతు సమన్వయ సంఘం అద్యక్షుడు తక్కెలపల్లి సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన టిపిసిసి కార్యదర్శి

**రాయపర్తి, జనవరి 26, (ప్రభాతవార్త)**



రాయపర్తి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, పిఏసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్, ఉప సర్పంచ్ ఎండి మహమూద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్, సీనియర్ నాయకులు పెండ్లి మహేందర్‌రెడ్డి, మచ్చ నీలయ్య, గుగులోతు యాకోబ్, కుంట రాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను బిజెపి ప్రభుత్వం బహుళ జాతి కంపెనీలకు కట్టబెడుతుంది




మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త: కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సందను బహుళ జాతి కంపెనీలకు కట్టబెడుతుందని సాయుక్త కిసాన్ మోర్చ నాయకులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నుండి సాయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కరించకుండా, ఢీల్లీ సరిహద్దులో సంవత్సరం పైగా రైతాంగ పోరాటాలు నిర్వహించడం ఫలితంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి రెండు సంవత్సరాలైనా అమలు చేయలేదన్నారు. ఆదివాసి ప్రాంతాల ప్రజలను భూముల నుండి గ్రామాల నుండి ఖాళీ చేయించి కార్పొరేట్ సంస్థలకు ఖనిజ సంపదను ధారాదత్తం చేయడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి కేంద్ర విద్యుత్ సంస్కరణ బిల్లును ఉపసంహరించుకోవాలని రైతులకు ఋణవిముక్తి చట్టం అమలుచేయాలని రైతాంగ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల రైతు సంఘాల నాయకులు ప్రభాకర్, గుణగంటి రాజన్న, గుగులోతు సక్రు, సోమయ్య, నాగేశ్వరరావు, చిన్న చంద్రన్న, గౌని ఐలయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, వీరన్న, పుల్లన్న, లింగన్న, కొత్తపల్లి రవి, దేవేందర్, సత్యం, మధు, సూర్యం, సుధాకర్, రాంచంద్రు, మురళి, పాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్య ఫలితాలు అందరికి దక్కాలి



మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త: ఎందరో మహనీయులు పోరాడి ప్రాణత్యాగాలు సాధించిన స్వాతంత్ర్య ఫలితాలు ప్రజలందరికీ అందాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మండలంలోని రెడ్యాల గ్రామ సర్పంచ్) వెన్నం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రెడ్యాల గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని పేదలకు చేరే విధంగా చూడాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు మేలు జరిగిందని, ఇప్పుడు కొంతమంది చేతుల్లోనే ప్రభుత్వాలు ఉన్నాయని ఆరోపించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శేఖర్, ఎంపీటీసి చింతాల లలిత సైదులు, వార్డు సభ్యులు వెంకట్రాం, నర్సిరెడ్డి, సూరయ్య, కిరణ్, భిక్షం, నాయకులు సురేందర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, సోమయ్య, నరేష్, లింగన్న, సాగర్, వెంకన్న, , పాల్గొన్నారు.

**అమనగల్‌లో**

మండలంలోని అమనగల్ గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైస్ ఎంపిపి యల్ది మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని విద్యార్థులు దేశ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి మంగమ్మ, పంచాయితీ కార్యదర్శి ఉపేందర్, ప్రధానోపాధ్యాయులు కల్లెం వెంకట్ రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ మేకల రమేష్, నరేష్, ఉపాధ్యాయులు రమేష్, వెంకన్న, కవిత, సదానందం, జనార్ధన్, బాలాజి, యుగందర్, శ్రీనివాస్, రామాచారి, ఉస్మాన్, అరుణ, హైమా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఐనవోలు,జనవరి26,ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయితీలు,ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ద్యోగులు ఘనంగా నిర్వహించారు.గురువారం రిపబ్లిక్ డేను పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిరా ్మత డాక్టర బి.ఆర్ అంబేద్కర్, జాతీయ నాయకులు మహాత్మాగాంధీ, నెహ్రూ, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాల వేసి జాతీయ జెండాలను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ముందుగా పురవీధుల్లో విద్యార్ధులతో కలిసి భారత్ మాతాకీ జై అంటూ జాతీయ నాయకులను స్మరిస్తూ ప్రతి ఒక్కరూ తమ దేశభక్తిని చాటుకున్నారు.హన్మకొండలోని ఐనవోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి, తహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దార్ రమేష్, స్దానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గుగులోతు వెంకన్న,మల్లికార్జునస్వామి ఆలయంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు,నందనం సొసైటీలో వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, మండల సమైక్య కార్యాలయంలో ఏపిఎం రాజ్‌కుమార్,గ్రామ పంచాయితీల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీడీవో వెంకట రమణ, ఎంపీవో రఘుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్, నియోజకవర్గ అధికారప్రతినిధి మిద్దెపాక రవీందర్, ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య,నాయకులు జైపాల్, కొమురయ్య, శ్రీనివాస్, సురేష్, నరేష్, అరుణ ్, భాస్కర్, సతీష్, సెర్ప్ సీసీలు, , తదితరులు ఉన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి

**-మేడారం భక్తుల సౌకర్యార్ధం వసతి గృహాల నిర్మాణం -రూ.14కోట్లతో చైల్డ్ హోమ్ నిర్మాణానికి ప్రణాళికలు -పూర్తి కావచ్చిన మన ఊరు మనబడి పనులు -మూడు డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుకు చర్యలు**



**-జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య**

ములుగు జిల్లా, ప్రభాతవార్త : జిల్లాలోని ప్రజలకు మౌళిక వసతులను కల్పించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు వైద్యం, విద్య, పోషకాహారం అందేందుకు ఆయా శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలో జరిగే మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు భక్తులు వారం వారం అధిక సంఖ్యలో వస్తున్న కారణంగా భక్తుల కోసం చేపట్టిన 3 వసతి గృహాల నిర్మాణాన్ని జూలై మాసం కల్లా పూర్తి చేస్తామన్నారు. రూ.14కోట్లతో చైల్డ్ హోమ్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన వారి కోసం స్కిల్ డెవ లప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. మన ఊరు మనబడి పనులు పూర్తి కావచ్చాయన్నారు. ఎన్‌హెచ్‌పై అండర్ పాస్‌లతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. మూడు డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ

నడికూడ,ప్రభాతవార్త: తహాశీల్దార్ కార్యాయంలో ఎమ్మార్వో మహేందర్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.రెవెన్యూ అధికారులు, రెషన్‌డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు, మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపిపి చందా కుమారస్వామి జెండా ఆవిష్కరణ చేశారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మరిపెడ, జనవరి 26, ప్రభాతవార్త: మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూర కుమారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు పిల్లి రాంప్రసాద్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో శిరీష, ప్రాథమిక ఆసుపత్రిలో వైద్యాధికారి రవి, వ్యవసాశాఖ కార్యాలయంలో శోభన్‌బాబు, పోలీసు కార్యాలయంలో సిఐ సాగర్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ వేడుకలను తిలకించేందుకు డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి దిక్సూచి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 26, ప్రభాతవార్త: భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి దిక్సూచి అని జిల్లా సబ్‌జైలర్ మల్లెల శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సబ్ జైలులో 74వ గణతంత్ర దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం మన పరిపాలన, విధులు, హక్కులు దేశ భవిష్యత్తు కోసం డా॥ బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ రచన కులమతాలకు అతీతంగా జాతి అభ్యున్నతే లక్ష్యంగా చేయడం జరిగిందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు పరమత సహనంతో అసమానతలు లేని నవ భారత సమాజం వైపు కలిసి నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు భిక్షపతి, రవీందర్, నిరంజన్, ఇఫ్తికార్ మహ్మద్, సిరి ప్రసాద్; వెంకన్న, నాగరాజు, లక్ష్మణ్, రాజేంద్ర ప్రసాద్, తదతరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

మహబూబాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గురువారం ఎస్పీ కార్యాలయంలో జాతీ య జెండాను ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఎగురవేశారు. అదేవిధంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో పార్లమెంటు సభ్యురాలు పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్ రెడ్డి నివాసంలో, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కొమురయ్య, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారునాగభవాని, డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ సదయ్య, పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ సతీష్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, సిపిఐ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి బి. విజయ సారధితో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

నెల్లికుదురు,జనవరి 26,ప్రభాతవార్త

మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ కార్యలయాల్లో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యలయంలో తహశీల్దార్ యెగేశ్వర్‌రావు,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శేషాద్రీ,పోలీస్‌స్టేషన్లో ఎస్సై జితేందర్,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సదానందం,విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ గుగులోతు రామునాయక్,ఎంపిపిఎస్ పాఠశాలలో ఎచ్‌ఎం ఇంద్రసేనారెడ్డి, వెలుగు కార్యాలయంలో ఏపిఎం ఉపేందర్,తెరాస పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,నెల్లికుదురు గ్రామపంచాయతీలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి,నెల్లికుదురు పిఏసిఎస్‌లో చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి, ఎర్రబెల్లిగూడెంలో చైర్మెన్ పొనుగోటి దేవేందర్‌రావు, శ్రీరామగిరిలో చైర్మెన్ గుండా వెంకన్నమండలంలోని అయా గ్రామాల పంచాయతీల్లో అయా గ్రామాల సర్పంచ్‌లు,ప్రభుత్వ కార్యాలయాల్లో అయా శాఖల అధికారులు జాతీయజెండాను ఆవిష్కరించారు. అయా కార్యక్రమాల్లో ఎంపిపి ఎర్రబెల్లి మాదవి,వెస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,నెల్లికుదురు ఉప సర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,వివిద శాఖల అధికారులు ,గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదోనికి మేలు

### డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు రాంచంద్రు నాయక్

దంతాలపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



ప్రతి పేదవానికి మేలు జరగాలంటే ఇందిరమ్మ రాజ్యం వస్తేనే సాధ్యమవుతుందని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు జాటోత్ రాంచంద్రు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 6వ నుండి ఏఐసిసి పిలుపు మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారధి రేవంత్‌రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం నుండి పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. దీంతో రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ రైతు, ప్రజల సమస్యలను తెలుసుకొని వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండలాధ్యక్షులు గుగులోతు భట్టునాయక్, నాయకులు రాంరెడ్డి, ఎస్‌కె. ఇమామ్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి, మల్లా రెడ్డి, రాజేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

దంతాలపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ వోలాద్రి ఉమ విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే ఆ మహనీయుల త్యాగఫలితమేనని గుర్తు చేశారు. విద్యార్థులు దేశ భవిష్యత్తు కోసం ఎంతో కృషి చేయాలంటే విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుశ్మిత, ఎంపీపి యాకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డిక్షనరీలు బహుకరణ

నెల్లికుదురు, జనవరి 26, ప్రభాతవార్త



మండలంలోని రత్తిరాతండ ప్రాథమిక పాఠశాలలో గురువారం నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలాజీ విద్యార్థులకు ఎచ్‌ఎం రవి సమక్షంలో అందచేశారు. పాఠశాల చైర్మెన్ వెంకన్న, చైతన్య, సురేష్ నాయక్, బాస్కర్‌నాయక్,వెంకన్న నాయక్, అంగన్‌వాడీ టీచర్ సుశీల,తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనం స్వాధీనం, కేసు నమోదు


దంతాలపల్లి, జనవరి 26, ప్రభాతవార్త



కొంతమంది అక్రమ వ్యాపారాలను చేసేవారు వివిధ మార్గాలలో అధికారుల కళ్లు కప్పి యథేచ్ఛగా గుట్టు చప్పుడు కాకుండా కొనసాగిస్తున్నారు. ఇదే క్రమంలో గురువారం మండల కేంద్రంలోని దంతాలపల్లి నుండి సూర్యాపేట వైపు వెళ్తున్న అశోకా లేల్యాండ్ వాహనంలో పైభాగాన చెరుకు కర్రలు పెట్టి క్రింది భాగంలో 30 బస్తాల బెల్లాన్ని తరలిస్తుండగా, మండల కేంద్రంలో ఎస్సై కె. జగదీష్ పోలీస్ సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా వాహనాన్ని అదుపులోకి తీసుకొనే క్రమంలో డ్రైవర్ దుంప వెంకన్న పారిపోగా మరో వ్యక్తి ధరావత్ గణేష్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి బెల్లాన్ని సీజ్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## బెస్టు యూనిట్ అవార్డు గ్రహిత ఎర్రబెల్లిగూడెం సొసైటీ

నెల్లికుదురు, జనవరి 26, ప్ర:భాతవార్త



మండలంలోని ఎర్రబెల్లి పిఏసిఎస్ సొసైటీకి బెస్టు యూనిట్ సహకార సొసైటీ అవార్డును 74వ గణతంత్ర దినోత్సవం సంధర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపెల్లి రవీందర్‌రావు, జడ్పి చైర్మెన్ బిందు, కలెక్టర్ శశాంక చేతుల మీదుగా తీసుకున్నట్లు సొసైటీ చైర్మెన్ పొనుగోటి దేవేందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అవార్డుకు సహకరించిన జిల్లా అధికారులకు, సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సంఘం డైరెక్టర్లు, సంఘం రైతులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## ఉత్తమ తహశీల్దార్‌గా యోగీశ్వర్‌రావు

నెల్లికుదురు, జనవరి 26, ప్రభాతవార్త

మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న యోగీశ్వర్‌రావు గురువారం 74వ గణతంత్ర దినోత్సవ సంధర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శశాంక చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కాగ ఉత్తమ తహశీల్దార్‌గా యోగీశ్వర్‌రావుకు అవార్డు రావడం పట్ల మండల ప్రజలు,నాయకులు,అధికారులు అభినందిస్తున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

నెల్లికుదురు,జనవరి 26,ప్రభాతవార్త

మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ కార్యలయాల్లో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యలయంలో తహశీల్దార్ యెగేశ్వర్‌రావు,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శేషాద్రీ,పోలీస్‌స్టేషన్లో ఎస్సై జితేందర్,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సదానందం,విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ గుగులోతు రామునాయక్,ఎంపిపిఎస్ పాఠశాలలో ఎచ్‌ఎం ఇంద్రసేనారెడ్డి, వెలుగు కార్యాలయంలో ఏపిఎం ఉపేందర్,తెరాస పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,నెల్లికుదురు గ్రామపంచాయతీలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి,నెల్లికుదురు పిఏసిఎస్‌లో చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి, ఎర్రబెల్లిగూడెంలో చైర్మెన్ పొనుగోటి దేవేందర్‌రావు, శ్రీరామగిరిలో చైర్మెన్ గుండా వెంకన్నమండలంలోని అయా గ్రామాల పంచాయతీల్లో అయా గ్రామాల సర్పంచ్‌లు,ప్రభుత్వ కార్యాలయాల్లో అయా శాఖల అధికారులు జాతీయజెండాను ఆవిష్కరించారు. అయా కార్యక్రమాల్లో ఎంపిపి ఎర్రబెల్లి మాదవి,వెస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,నెల్లికుదురు ఉప సర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,వివిద శాఖల అధికారులు,గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో**

నర్సింహులపేట : 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వివేక్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై మంగిలాల్, పిఏసిస్‌లో చైర్మెన్ రాముగౌడ్, పశువైద్యశాలలో డాక్టర్ సౌమ్య, ఉన్నత పాఠశాలలో ఎచ్‌ఎం శ్రీలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాగంగా జెండావందనంను పురష్కరించుకుని చిన్నారులకు పోలీస్‌స్టేషన్లో ఎస్సై చేతుల మీదుగ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి, వైస్‌చైర్మెన్ దేవేందర్‌నాయక్, పిఏసిఎస్ చైర్మెన్ సంజీవరెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మైదం దేవేందర్, సర్పంచ్ రజితారెడ్డి, ఎంపిటీసి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

నర్సింహులపేట, జనవరి 26, ప్రభాతవార్త



మండలం లోని కౌంసల్యదేవి పెల్లి ఎంపియుపిఎస్ పాఠశాల విద్యార్థులకు ఎన్నారై గొట్టిముక్కుల దేవిరెడ్డి సంద్య గణతంత్ర దినోత్సవాల సంధర్భంగా కంప్యూటర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... .గ్రామాభివృద్ధి కొరకు తమవంతు సహాయంగా విద్యార్థులకు ఈ సహాయాన్ని అందించామన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకుని గ్రామాభివృద్ధిలో తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల రామతార, ఎచ్‌ఎం జి మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎడ్ల సరిత, వైస్ చైర్మెన్ శారధ, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సురేష్, నరహరి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ పాదయాత్ర తర్వాత రాష్ట్రం కాంగ్రెస్‌దే

**మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్**



**గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త**

హాత్ సే హాత్ జోడో అభియాన్ పేరుతో తెలంగాణ రా ష్ట్రంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపడుతున్న పాదయాత్ర అనంతరం తెలంగాణాలో కాంగ్రెస్‌దే విజయమని మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. మహబూబాబాద్ అసెంబ్లీ నియోజక వర్గ స్థాయిలో హాత్ సే హాత్‌జోడో యాత్రను గూడూరు మండలం నుండి గురువారం లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీల ప్రభుత్వాలు కొనసాగిస్తున్న దోపిడీ విధా నాలను ప్రజల ముందు ఎండగట్టే లక్ష్యంతోనే చేపడుతున్న ఈ యాత్రను వచ్చే నెల 6న టిపిపిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి భద్రాచలం నుండి ప్రారంభించనున్నారని అన్నారు. దేశం లోని కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఎఐసిసి జాతీయ నేత రాహుల్‌గాంధీ చేపట్టి నిర్వహి స్తున్న భారత్‌జోడో యాత్ర ఈనెలాఖరుతో ముగుస్తున్నందున ఆ తర్వాత గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు హాత్ సే హాత్‌జోడో అభియాన్ జూన్ 2 వరకు కొనసాగనుందని, కాంగ్రెస్ బలగం మొత్తం ఉత్సాహంగా ఈ కార్య క్రమాల్లో పాల్గొని ప్రభుత్వాల వైఫల్యాలలను, రాహుల్‌గాంధీ సందేశాలను ఇంటింటికి చేర్చాలని పిలుపునిచ్చారు. దేశంలో పేదవాడిని ఆదుకోలేని పరిస్థితిలో బిజెపి పాలన కొనసాగుతున్న దన్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు నిరంతరంగా పెంచుతూ ప్రజల నడ్డివిరుస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇక తెలంగాణా రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతున్నదన్నారు. ధరణి పేరుతో దోచుకుంటునా న్నరన్నారు. పాలకపార్టీ నేతల భూకబ్జాల పర్వం యధేచ్ఛగా కొనసాగు తున్నదన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించి అప్పులపాలు చేసి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి తీసుకొచ్చారన్నారు. గిరిజనుల హక్కుల కొరకు రూపొందించిన చట్టాలను అమలు చేయడంలో విఫలమవుతున్నారు. పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చే ప్ర క్రియలో చోటు చేసుకుంటున్న జాప్య ్యం కారణంగా రైతులు తమ ఉసురు తీసుకుంటున్న దైన్య పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు దోపిడి పార్టీలుగా మారిపోయాయ న్నారు. రాష్ట్రం నుండి టిఆర్ఎస్‌ను తరిమి కొట్టాల్సి న సమయం ఆసన్నమైందన్నారు. ఇదిలా ఉండగా హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన నాయకులు ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి పార్టీ ముద్రించిన కరపత్రాలను పంపిణి చేసారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, యాకుబ్‌పాషా, అమరేందర్‌రెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, శివరాత్రి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన ముువ్వన్నెల జెండాలు



**గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త**

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని మండలంలో గురువారం జాతీయ జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేపట్టారు. వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో గూడూరు పట్టణంలోని ప్రధాన వీధుల్లో నిర్వహించిన ర్యాలీలు పట్టణ వాసులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జెండా ఎగిరిన ప్రతి చోట హాజరైన విద్యార్థులు తమ జాతీయ గీతాలపన వినిపించారు. స్థానిక అరవింద విద్యాలయానికి చెందిన బాలికలు వీర వనితలుగా ప్రత్యేక వేషధారణలో జాతీయ జెండా చేతబూని నిర్వహించిన ర్యాలీ ప్రత్యే కతను సంతరించుకుంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామపంచాయతి కార్యాలయంలో సర్పంచ్ రమేష్‌నాయక్, తహ సిల్ కార్యాలయం వద్ద తహసిల్దార్ అశోక్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రోజారాణి, పోలీస్‌స్టేషన్‌లో సిఐ యాసిన్, అటవీ కార్యాలయంలో ఎఫ్‌డిఓ చంద్రశేఖర్, పిఎసిఎస్‌లో చైర్మన్ చల్ల లింగారెడ్డి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఎఓ రాకేష్, పిఆర్ కార్యాలయం వద్ద డిఇఇ రాజలింగంలు జాతీయ జెండాలను ఎగురవేయగా ఈ వేడుకల్లో ఎంపిపి బానోతు సుజాత, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, పలువురు ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఫర్నీచర్ బహుకరించిన పూర్వ విద్యార్థులు



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి26 ప్రభాతవార్త :**

మండలంలోని ఇప్పగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1998-99బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు రూ.30వేల విలువగల ఫర్నీచర్‌ను గురువారం అందచేశారు. ఈ కార్యక్రమంలో బ్యాచ్ ప్రతినిధులు మొగిలిరాజు, ఆకుల వెంకటేశ్ పాఠశాలకు రెండు బీరువాలు, రెండు వాటర్‌స్టీల్ డ్రమ్స్ అందచేశారు. ఈసందర్భంగా సర్పంచ్ జక్కుల పర్శరాములు, ఎంపీటీసీ గండి విజయలక్ష్మి వారిని కొనియాడారు. వారి సేవలు గ్రామ అభివృద్ధికి మరింత అవసరమని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రఘుజీ, ఎస్‌ఎంసీ చైర్మన్ వారాల రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల యాకయ్య, వార్డుమెంబర్ పిల్లి శ్రీనివాస్, పాఠశాల పూర్వ విద్యార్థుల ప్రతినిధి వడ్లకొండ భాస్కర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి



**గంగారం, జనవరి 26, ప్రభాతవార్త**

మండలంలోని కోమట్లగూడెం కోదండ రామాలయంలో గురువారం గణతంత్రదినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పలకలు, ఎరైజర్స్ పంపిణి చేసారు. ఆలయ ప్రాంగణంలో గణతంత్రదినోత్సవం, వసంత పంచమి సందర్భంగా సరస్వతి మాత పూజలు నిర్వహించి విద్యార్థులకు తీర్థప్రసాదాలు వితరణ చేసారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో దాతలు నూకల సురేష్, స్రవంతి, సలురి వెంకటస్వామి, వసంత, ఆలయ కమిటి ప్రతినిధులు సైప సురేష్, సర్పంచ్ సుగుణ, జెడ్పీటీసి ఈసం రమ, ఉసపర్పంచ్ సిహెచ్ సతీష్, సైప రాంచందర్, రవి, అశోక్, దుర్గం వేణు, ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శాయంపేట, జనవరి 26 ప్రభాతవార్త :**

74వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ మండలపార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దేశంగా ఏర్పడి సుసంపన్నమైన బహువిధమైన మనదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత మన రాజ్యాంగానిదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన భారత రాజ్యాంగ పరిరక్షణకోసం ప్రతిపౌరుడు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండలనాయకులు చింతల భాస్కర్, చిందాం రవి, దుబాస్ కృష్ణమూర్తి, మారపల్లి రవీందర్, నిమ్మల రమేష్, మార్కండేయ, రవిపాల్, రఫి పైడి కట్టయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు జిరాక్స్‌మిషన్ వితరణ చేసిన పూర్వ విద్యార్థులు

**బచ్చన్నపేట, జనవరి26 ప్రభాతవార్త :**

మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో స్కూల్‌లో జిరాక్స్ మిషన్ పాఠశాల విద్యార్థులు ప్రధాన ఉపాధ్యాయుల కోరిక మేరకు పూర్వ విద్యార్థులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్యాంమ్మోహన్, ఉపాధ్యాయులు ఐలయ్య, ఉషారాణి, పూర్వ విద్యార్థులో సోమవారం దానయ్య, ఆముదాల భూపాల్‌రెడ్డి, నిడిగొండ నర్సింహులు, పెరుమళ్ల రాజయ్య, ఎండి.నబి, కొన్నె బాల రాజు, డీలర్ రాములు, వినోద్‌రెడ్డి, సర్పంచ్ సుంకె లక్ష్మి, స్వాతి, మంగ సునీత, రాజమణి పాల్గొన్నారు.






## స్వస్థత వేడుకల్లో పాల్గొన్న ఎంపి



**గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త**

దహించు అగ్ని మిని స్ట్రీస్ వారి ఆధ్వర్యంలో గూడూరులో నిర్వహి ంచిన స్వస్థత వేడుకల్లో మహబూబాబాద్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత పాల్గొన్నారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా చివరి రోజైన బుధవారం రాత్రి జరిగన వేడుకలో ఎంపి పాల్గొని మాట్లాడారు. సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సిఎం కెసిఆర్ సంపూర్ణ ఆరోగ్యం కొరకు, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, వైస్‌ఎంపిపి వీరన్న, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, సురేందర్, కటార్‌సింగ్ పాల్గొన్నారు.

## దంత వైద్యుడికి ప్రశంసాపత్రం



**గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త**

గూడూరు సిహెచ్‌సిలో ఉత్తమ సేవలందిస్తున్న దంత వైద్యుడు మట్ట భరత్‌రెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. రిపబ్లిక్‌డే సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ ప్రశంసాపత్రం అందజేసారు. ఈ సందర్బంగా డాక్టర్ భరత్‌రెడ్డి మాట్లాడుతూ గర్భిణీల ఆరోగ ్యంపై ప్రభావం చూపించే దంత సంరక్షణ ప్రక్రియపై సిహెచ్‌సిలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమంతో పాటు దంత సంరక్షణపై పిల్లల నుండి పెద్దల వరకు అవగాహన కలిగించేందుకు నిర్వహిసు ్తన్న ప్రత్యేక శిబిరాల నేపథ్యంలో తన సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందజేసినట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు దంత వైద్య పరీక్షలు నిర్వహించే ప్రక్రియ జిల్లాలో కేవలం గూడూరు సిహెచ్‌సిలోనే ప్రయోగాత్మకంగా చేపట్టినట్లు ఆయన తెలిపారు. కాగా తన వృత్తి నిర్వహణలో సహకరించిన ఆసుపత్రి వర్గాలకు, మిత్రులకు, సేవలు గుర్తించిన జిల్లా యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బిఎస్‌ఎఫ్ జవాన్‌ను సన్మానించి హెచ్.ఎం, ఎస్ఎంసీ

**వెంకటాపూర్, జనవరి 26, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ ఎనబోతుల సురేష్ ను జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ఎస్ఎంసీ చైర్మన్ చీకుర్తి రమేష్, గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్‌లతో కలిసి గురువారం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు టీచర్ తంగళ్లపల్లి రాజయ్య, బిజెపి సీనియర్ నాయకుడు మందల రమణారెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు టీవీ బహుకరణ

**జఫర్‌గడ్, జనవరి26 ప్రభాతవార్త :**

మండలంలోని తమ్మడపల్లి గ్రామంలోగల ప్రభుత్వ పాఠవాలకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామానికిచెందిన మూలకుంట్ల శ్రీనివాస్ జ్ఞాపకార్థం టీవీనీ బహుకరించారు. శ్రీనివాస్ భార్య మంజుల, కుమార్తెలు స్రవంతి, స్వాతి పాఠశాలలో చదువుకుని వారి తంనరడి జ్ఞాపకార్థం టీవీని బహుకరించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. అలాగే విద్యార్థులు ఆటలాడుకోవడానికి ఇదే గ్రామానికిచెందిన పత్తిపాక లక్ష్మన్ రూ.20వేలు విలువచేస్తే పరికరాలను అందచేశారని తెలిపారు. ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ పాల్గొన్నారు.

## వివాహాలకు హాజరైన ముక్కెర సోదరులు

**బచ్చన్నపేట, జనవరి26 ప్రభాతవార్త :**

మండలంలో జరిగిన దాసరి కృష్ణమూర్తి కుమారుడు దాసరి గణేష్ మన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన భూషమైన సిద్దులు కుమార్తె రాధిక వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి సోదరుడు దబ్బకుంటపల్లి సర్పంచ్ ముక్కెర కర్ణాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాపాక రాజు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ సంబరాలు







**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** 74వ గణతంత్ర దినోత్సవ సంబరాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జనగామ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సీతారాంతో కలిసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా జిల్లా జడ్జి కె.శైలజ, సీనియర్ సివిల్‌జడ్జి పి.ఆంజనేయులు, డీటీ జూనియర్ సివిల్ జడ్జి పృథ్వీరాజ్, అడిషనల్ సివిల్ జడ్జి నర్మద, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి జనగామ పురప్రముఖులు హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ విద్య, వైద్యం, రైతుసంక్షేమం, కంటివెలుగు, రైతుబీమా, మత్స్యశాఖ, వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ, ఉద్యానవన, పట్టుపరిశ్రమల శాఖ, పశువర్ధకశాఖ, మిషన్ కాకతీయ, భూగర్భజలశాఖ, మిషన్ భగీరథ, గ్రామీణ అభివృద్ధిశాఖ, తెలంగాణకు హరితహారం, పట్టణ పేదరిక నిర్మూలనశాఖ, టైలరింగ్, కుట్టుశిక్షణ మిషన్ల పథకం, స్త్రీనిధి రుణాలు, ఆసరా పెన్షన్లు, బ్యాంక్ లింకేజీలు, ఫామ్‌ఫుడ్ ప్రాసెసింగ్, వరిధాన్యం కొనుగోలు, పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తుల సంస్థలు, దళితబంధు, గ్రామపంచాయతీలు, సహకార శాఖ, విద్యుత్‌శాఖ, సంక్షేమశాఖలు తదితర అభివృద్ధి పురోగతిపై జిల్లాను అన్ని శాఖలలో అందరి సహకారంతో ముందుకు తీసుకవెళ్లుతున్నామని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ప్రజలందరికి కూడా 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. అనంతరం వివిధ పాఠశాలల్లో నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి జిల్లాస్థాయిలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల ఉద్యోగు లకు ప్రశంసాపత్రాలు అందచేశారు. కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విజయ డైరీ పాల ఉత్పత్తుల స్టాల్‌ను సందర్శించి స్టాల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మధుమోహన్, డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, అన్నిశాఖల జిల్లా అధికారులు, పురప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# ఉర్సు ఉత్సవాలకు హాజరైన మంత్రి



**కొడకండ్ల, జనవరి26 ప్రభాతవార్త :** మండలంలోని రంగాపురం గ్రామంలో జరుగుతున్న సయ్యద్ ఖాజా నసీరుద్దీన్ బాబా రహ్మతుల్లా లై సందల్ ఉర్సు ఉత్సవాలకు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ అందె యాకన్న, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, స్థానిక సర్పంచ్ వల్లూరి సైదులు, ప్రజాప్రతినిధులు పార్టీ ప్రతినిధులు, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమీషనరేట్‌లో గనతంత్ర వేడుకలు

## ఆవిష్కరించిన సిపి ఎ.వి రంగనాథ్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త :** వరంగల్ పోలీస్ కమీషనరేట్‌లో కార్యాలయంలో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పోలీస్ కమీషనర్ ఎ.వి రంగనాథ్ జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం కమీషనర్ చేతుల మీదుగా అధికారులు సబ్బందా చిన్నారులకు మఠాయిలు అందజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు, వెంకటలక్ష్మి, అశోక్ కుమార్, అదనపు డిసిపిలు వైభవ్ గైక్వాడ్, సంజీవ్, సురేశ కుమార్, ఎసిపిలు ఇన్స్‌పెక్టర్లు సబ్ ఇన్స్‌పెక్టర్లు సబ్బంది పాల్గోన్నారు.



# అన్ని రంగాల్లో తెలంగాణ ముందంజ



వేడుకల్లో కలెక్టర్ భవేశ్‌మిశ్రా



**భూపాలపల్లి, జనవరి 26, ప్రభాతవార్త** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని కలెక్టర్ భవేశ్‌మిశ్రా జాతీయ పతాకంను ఆవిష్కరించారు. అనంతరం పోలీసులు, స్కౌట్ అండ్ గైడ్స్ గౌరవ వందనం స్వీకరించారు. వేడుకల్లో భాగంగా సింగరేణి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. కాగా షకటాలను ప్రదర్శించగా, స్వాతంత్ర్య సమరయోదులను ఘనంగా సన్మానించారు. జిల్లా విశిష్ట సేవలను అందించిన ఉద్యోగులు, అదికారులను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటివల అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటివెలుగు కార్యక్రమంను చేపట్టినందున అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం రైతు బందుతో పాటు భీమా వంటి సౌకర్యాలు కల్పించి దేశంకు రోల్‌మోడల్‌గా మారిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దళిత బందును అమలు చేసి వారి కుటుంబాల్లో వెలుగులను ఇచ్చిందని, త్వరలో మరిన్ని కుటుంబాలకు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, జాయింట్ కలెక్టర్ కూరాకుల స్వర్ణలత, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి, అడిషినల్ ఎస్పీ శ్రీనివాసులు, డిఎఫ్ఓ లావణ్య, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరాం, డిపిఆర్ఓ శ్రీధర్, డిపిఓ సామ్యూల్, జిల్లా వ్యవసాయాధికారి విజయభాస్కర్, డీఎస్పీ రాములు, జిల్లా అధికారులు బుర్ర సునిత, ఆర్డీఓ శ్రీనివాస్, ఏవో మహేష్‌బాబు, సదానందం, సుధీర్‌కుమార్, యాదగిరి హాజరయ్యారు.









# డిసిసిబి చైర్మన్‌కి మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

**ఐనవోలు, జనవరి26, ప్రభాతవార్త** ఉమ్మడి వరంగల్ జిలా్ల సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావుకి ఇటీవల శ్రీమల్లికార్జునస్వామి జాతరలో ప్రమాదవశాత్తు కుడి కాలికి గాయమై విశ్రాంతి తీసుకుంటున్న విషయం విధితమే. కాగా పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం ఐనవోలులోని మార్నేని నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్, నాయకులు మరుపట్ల దేవదాస్, వడిచర్ల శ్రీనివాస్, మరుపట్ల నరేష్, అబ్బాస్‌అలీ, అరుణ ్కుమార్, ఉన్నారు.



# స్వయం కృషి మహిళా సొసైటీలో గణతంత్ర వేడుకలు

**పోచమ్మమైదాన్, జనవరి 26, ప్రభాతవార్త** గ్రేటర్ వరంగల్‌లోని పెద్దమ్మగడ్డలోని స్వయం కృషి మహిళ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ తీగల సుభ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వివిధ రకాల పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో సొసైటీ చైర్మన్ ఫౌండర్ తీగల శుభ, సొసైటీ మెంబర్స్, ఎనుముల అనిత, తీగల రాధ, తదిత రులు పాల్గొన్నారు.

